ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్

అభివృద్ధి వైపు అడుగులు

- వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రంజిత్‌బాషా
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ జాగిలాల విన్యాసాలు



జాగిలం విన్యాసాలు



గణతంత్ర వేడుకలలో ప్రథమ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం.



పౌరసరఫరాల శాఖ శకటం



వ్యవసాయ శాఖ శకటం



బాపట్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తోందని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. తొలుత జాతీయ జెండాను కలెక్టర్ ఎగురవేసి పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. వివిధ రంగాలలో జిల్లా సాధించిన ఫలితాలను కలెక్టర్ వివరించారు. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలోని ప్రతి లబ్ధిదారుడికి అందుతున్నాయన్నారు. మహాత్మగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం స్థాపనలో భాగంగానే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కీలకమైన వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. రైతులకు విత్తనాలు, వ్యవసాయ పరిహారాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదలందరికీ ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా 288 లే అవుట్లలో 47,805 గృహాలు నిర్మించడానికి అనుమతి వచ్చిందన్నారు. ఇందులో ఇప్పటికే 15,768 ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. 277 రెవెన్యూ గ్రామాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం అత్యాధునిక పద్ధతులలో రీసర్వే చేస్తున్నామన్నారు. మహిళల అభ్యున్నతిలో భాగంగా 526 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.05 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు.

వేడుకగా.. ఉత్సాహంగా...

పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో కలెక్టర్, ఎస్పీ ప్రాంగణమంతా పర్యటించారు. త్రివర్ణ పతకాలతో ఆ ప్రదేశమంతా గణతంత్రశోభను సంతరించుకుంది. అమర్‌జవాన్ జశ్వంత్‌రెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మలను కలెక్టర్ సత్కరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ గీతం రూపకర్త పింగళి వెంకయ్య మునిమనవడు సాయి పరుశురాంను కూడా కలెక్టర్ గౌరవించుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లాలో వివిధ రంగాల అభివృద్ధిని చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. దేశభక్తిని చాటుతూ చిన్నారులు చేసిన నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతీయ నేతల వేషధారణలతో అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల ప్రదర్శన ముచ్చట గొలిపింది. శకటాలలో విద్యాశాఖకు ప్రథమ బహుమతిరాగా, వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎం ఐసీ విభాగాల శకటానికి ద్వితీయ బహుమతి వరించింది. పౌరసరఫరాలశాఖ, సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటం తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. ప్రోత్సాహక బహుమతిని వైద్య, ఆరోగ్యశాఖ సొంతం చేసుకుంది.

ప్రేక్షకుల మదిని దోచుకున్న జాగిలాల ప్రతిభ..

నేర పరిశోధనలో జాగిలాల సహకారం ఎలా ఉంటుందో గణతంత్ర దినోత్సవ వేడుకలలో పోలీసులు చూపించారు. జాగిలాల ప్రతిభ ప్రేక్షకులను అబ్బురపరిచింది. కలెక్టర్‌కు బోకే అందించిన జాగిలం తర్వాత సెల్యూట్ చేసింది. కేసుల ఛేదనలో అవి చూపించే ప్రతిభను కళ్లకు కట్టినట్లు వాటితో చేయించారు. నిందితులను పట్టు కోవడంలో జాగిలాల పాత్రను నిర్వచించలేమని అధికా రులు వివరించారు. దిశయాప్ మహిళలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తుందనే అంశాన్ని కూడా ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

జాడేలేని ప్రజా ప్రతినిధులు..

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు గణంతంత్ర వేడుకలకు హాజరవుతారు. అయితే ఈ దఫా వారి జాడే లేదు. ఎమ్మెల్యే రఘుపతి మాత్రం హాజరవగా, ఆయా నేతలకు ప్రాంగణంలో కేటాయించిన సీట్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఈ వేడుకల్లో జేసీ శ్రీధర్, ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ మహేశ్, డీఆర్‌వో వెంకటరమణ, ఆర్డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు



జెండా వందనం చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, జేసీ తదితరులు



స్టాల్స్ పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

సర్వజనులకు క్రీస్తు ఆశీస్సులు

- జె.శామ్యూల్ కిరణ్
- 86వ బైబిల్ మిషన్ మహోత్సవాలు ప్రారంభం
- అన్ని తరలివచ్చిన భక్తులు

పెదకాకాని, జనవరి 26: ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ.. సకల జనులకు ఏసుక్రీస్తు ప్రభువు ఆశీర్వాదం లభించాలని ఏకైక లక్ష్యంతో బైబిల్ మిషన్ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల సువిశాల ప్రాంగణంలో బైబిల్ మిషన్ మహోత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఏసుక్రీస్తు బోధనలైన ప్రేమ, శాంతి, కరుణ, తదితర ఉత్తమ గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఈ మహోత్స వాలను ఇదే ప్రాంతంలో 1995 నుంచి దేవుని మహిమగా నిర్వహి స్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక, బీహార్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లక్షలమంది భక్తులు మహోత్సవాలకు హాజరయ్యారు. తొలి రోజు శుక్రవారం బైబిల్ మిషన్ ఉపాధ్య క్షులు పి.జాన్ దేవదాస్, కార్యదర్శి కె.ప్రశాంత్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ డి.సుధాకర్, జె.ఆగమనరావు, ఎం.రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు సమావేశం వద్దకు చేరుకున్నారు. జె.వినోద్ కుమార్, డి.శామ్యూల్ కిరణ్, డి.సుధాకర్, కె.బాబు దేవదాస్, షాలోమ్ శరత్ తదితరులు వాక్యోపదేశం చేశారు. భక్తి గీతాలను చెన్నై, న్యూ గుంటూరు సంగీత బృందం ఆలపించారు. భక్తు లకు భోజన ఏర్పాట్లను చేశారు.





బైబిల్ మిషన్ మహోత్సవాల్లో వాక్యోపదేశం చేస్తున్న పాస్టర్లు, హాజరైన భక్తులు

ధాన్యం రైతు దిగాలు

- ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు
- అయినకాడికి అమ్ముకుంటున్న అన్నదాతలు
- వ్యాపారుల మాయాజాలంతో నష్టపోతున్న వైనం



వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు

చీరాల, జనవరి 26: నూర్పిళ్లు మొదలయ్యాయి.. దిగు బడులేమో తగ్గిపోయాయి. నూ ర్పిళ్లు జరిగిన చేలల్లో ఎకరాకు 30 బస్తాలకు మించి రావడం లేదు. వచ్చిన పంటకు గిట్టుబా టు ధర అటుంచి కనీసం మద్దతు ధర కూడా లభించడం లేదు. ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొను గోలు చేస్తామన్న పాలకుల మాటలు నీటిమూటలయ్యాయి. ఈ పరిస్థితుల్లో రెక్కల కష్టం కూడా రావడంలేదని రైతులు దిగాలు చెందుతున్నారు. కొమ్మమూరు ఆయకట్టు పరిధిలో ముదురుచేలు నూర్పిళ్లకు వచ్చాయి. కొన్నిచోట్ల నూర్పిళ్లు ప్రారంభమయ్యాయి. కూలీల కొరత నేపథ్యంలో యంత్రాలతో కోతలు, నూర్పిడి ఒకేసారి జరుగుతోంది. ప్రస్తుతం 1262 రకం రూ.1440(76 కేజీల బస్తా), 1156 రకం రూ.1330(76 కేజీల బస్తా) ధర పలుకుతున్నాయి. కొన్నిచోట్ల గింజలో తేమ శాతం ఎక్కువగా ఉందని, తాలు ఉందని, మట్టి పెళ్లలు ఉన్నాయని, ఇలా ఏదో కారణం చెప్పి ఆ ధరలో కూడా తారం పేరుతో రెండు, మూడు కేజీలు దిగ్గోస్తున్నారని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర క్వింటాకు రూ.2160 ఉంది. అయితే ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కూడా తెరచుకోలేదు. ఈ నేపథ్యంలో అటు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, ఇటు వ్యాపారుల మాయాజాలం మధ్య అవసరాల కోసం అయినకాడికి తెగనమ్ముకోవల్సిన పరిస్థితి ఏర్పడిందని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ-క్రాప్ లింకుతో నష్టపోతున్న కౌలు రైతు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కేవలం ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తారు. కౌలు రైతుకు అయితే గుర్తింపు కార్డు ఉండాలి. పలు రకాల కారణాలతో కొన్ని వందల మంది ఈక్రాప్‌లో నమోదుకాని కౌలు రైతులు ఉన్నారు. వారంతా వచ్చిన పంటను వచ్చినట్లు నష్టం అని తెలిసి కూడా వ్యాపారులకే విక్రయిం చుకుంటున్నారు.

పేర్లు నమోదు చేసుకోమని చెప్తున్నాం

ధాన్యం విక్రయించాలనే రైతులను ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని చెప్తున్నాం. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది. విక్రయదారులకు మెరుగైన సేవలు అందిం చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. **- ఎఫ్రాయమ్, ఏడీఏ, చీరాల**

రైతుకు మిగులుతుంది మట్టే!

ఈ ప్రభుత్వంలో రైతులకు మట్టి మాత్రమే మిగిలుతుంది. నేను 20 ఎకరాల్లో మగాణి సాగుచేశా. ఎకరాకు రూ.30వేలు ఖర్చయ్యింది. కౌలు అదనం. 30 బస్తాలు మించి దిగుబడి లేదు. రూ.3 లక్షలు నష్టం వస్తుందని అంచనా. టీడీపీ హయాంలోనే రైతుకు మంచి జరిగింది. రైతు ప్రయోజనాలను ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. నష్టం అని తెలిసి కూడా ప్రయివేటు వ్యాపారులు చెప్పిన ధరకు విక్రయించటమే అందుకు నిదర్శనం.



బి. శ్రీనివాసరావు, పూలవారిపాలెం, చినగంజాం మండలం

గుంటూరా.. గుంతలూరా..

- రోడ్ల దుస్థితిపై షర్మిల సెటైర్లు
- కాంగ్రెస్ వస్తే హోదాపైనే తొలి సంతకం
- ఏపీసీసీ చీఫ్‌కు శ్రేణుల ఘన స్వాగతం.. ర్యాలీ
- షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వైసీపీ నేతలు

గుంటూరు, జనవరి 26: 'ఇది గుంటూరా.. గుంతలూరా.. రోడ్లు వేసేందుకు డబ్బుల్లేవు..' అంటూ గుంటూరు నగర రహదారుల దుస్థితిపై ఏపీసీసీ చీఫ్ షర్మిల సెటైర్లు వేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం గుంటూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుంటూరు ఎన్‌జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షర్మిల ప్రసంగిస్తూ ఉద్యోగులకు కనీసం జీతాలిచ్చేందుకు కూడా డబ్బుల్లేని పరిస్థితికి రాష్ట్రాన్ని వైసీపీ పాలకులు తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాల్లేక అల్లాడిపోతున్నారన్నారు. రాష్ట్రంతో పాటు అందరి భవిష్యత్ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైన్యంగా మారాలన్నారు. బూత్‌స్థాయిలో కమిటీలు వేసి పార్టీకి పూర్వవైభవం దిశగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి సంతకం రాష్ట్రానికి ప్రత్యేక హోదా పైనే అని తెలిపారు. కాంగ్రెస్ రాకపోతే ప్రత్యేక హోదా, ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వంటి పథకాలు రావని కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటి వరకు ఉన్న రెండు ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని విమర్శించారు. షర్మిల కాంగ్రెస్‌లోకి రాకముందు వైసీపీ నేతలు వై నాట్ 175 అన్నారని, ఇప్పుడు షర్మిల రాకతో దేముడి దయ ఉంటే అధికారంలోకి వస్తామంటున్నారన్నారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి మహిళా సీఎంగా షర్మిల అవటం ఖాయమన్నారు. కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జరిగే మేలుపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. ఆంధ్రలో మార్పు రావాలి, కాంగ్రెస్ కావాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. అనంతరం వైసీపీ ఎస్సీ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, చీరాలకు చెందిన వైసీపీ నాయకుడు శ్యామ్‌లకు కాంగ్రెస్ కండువాతో షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు షేక్ మస్తాన్‌వలి, సుంకర పద్మశ్రీ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు తాంతియాకుమారి, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లా, గుంటూరు నగర కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, గంటా అంజిబాబు, అలెగ్జాండర్ సుధాకర్, షేక్ ఉస్మాన్, ఉడా మాజీ ఛైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నేతలు మదన మోహన్ రెడ్డి, సయ్యద్ జబీవుల్లా, బాదినేడి కిషోర్, నూనె పవన్‌తేజ, కరిముల్లా, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వైఎస్ షర్మిల



వైఎస్ షర్మిలకు కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ

దిక్సూచి
DIKSUCHI

భారత రాజ్యాంగం - ముఖ్య చట్టాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు 'భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం', 'రాజ్యాంగ పరిషత్' అంశాలను చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. తొలుత రాజ్యాంగంలోని అన్ని అంశాలను అర్థం చేసుకోవాలి. ఆ తరవాత భారత రాజ్యాంగ చారిత్రక నేపథ్యం, రాజ్యాంగ పరిషత్ అనే అంశాలను ప్రత్యేకంగా అధ్యయనం చేయాలి.



భారత ప్రభుత్వచట్టం - 1935: దీనిని భారత రాజ్యాంగానికి మాతృకగా చెప్పవచ్చు. ఈ చట్టంలో దాదాపు 70 శాతం అంశాలను భారత రాజ్యాంగంలో చేర్చారు. ఈ చట్టంలో పది షెడ్యూల్స్, 321 అధికరణలు ఉన్నాయి.

ముఖ్యాంశాలు

ప్రభుత్వ పాలనా అంశాలను మూడు జాబితాలుగా విభజించారు. వాటిలో

1) కేంద్ర జాబితా - 59 పాలనా అంశాలు
2) రాష్ట్ర జాబితా - 54 పాలనా అంశాలు
3) ఉమ్మడి జాబితా - 36 పాలనా అంశాలు

- అవశిష్ట అధికారాలు గవర్నర్ జనరల్‌కు లభిస్తాయి. రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తిని కల్పించారు.
- కేంద్రంలో ద్వంద్వ పాలన విధానాన్ని ప్రవేశపెట్టారు.(రాష్ట్రాల్లో ద్వంద్వపాలన రద్దు) రాష్ట్రాల్లో ద్వి శాసనసభా విధానాన్ని ప్రవేశపెట్టారు. ఢిల్లీలో ఫెడరల్ కోర్టును ఏర్పాటుచేశారు.
- ముంబై కేంద్రంగా ఆర్‌బిఐ(రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా) ఏర్పాటుచేశారు. అలాగే జాతీయస్థాయిలో ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్రస్థాయిలో ప్రొవెన్షియల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్లను ఏర్పాటుచేశారు.
- ఇండియా నుంచి బర్మాను వేరు చేశారు. ఎస్సీలకు, క్రిస్టియన్లకు, యురోపియన్లకు, ఆంగ్లో-ఇండియన్‌లకు, కార్మికులకు ప్రత్యేక నియోజకవర్గాలు కొనసాగించారు. మహిళలకు ఓటు హక్కును కల్పించారు.

విమర్శ

1. ఇది బానిసత్వానికి మరోరూపం, భారతీయులపై బలవంతంగా రుద్దారు. గట్టి బ్రేకులు ఉండి ఇంజన్ లేని యంత్రం లాంటిదని నెహ్రూ అన్నారు.
2. బయటకు ప్రజాస్వామ్య రూపం ఉన్నట్లు కనిపించినా అంతర్గతంగా అంతా శూన్యం. ఇది భారతీయులపై బలవంతంగా రుద్దిన చట్టం అని మదన్ మోహన్ మాలవ్యా పేర్కొన్నారు.
3. ఇది కచ్చితంగా చెడ్డది, పూర్తిగా పిచ్చిది, అయినా అంగీకృతమైందని మహమ్మదాలి జిన్నా పేర్కొన్నారు.
4. ఈ చట్టంతో వైస్రాయ్‌కి ముస్సోలినీ, హిట్లర్‌ను తలపించే నియంత్రణ అధికారాలను కల్పించారు. ఇది పొట్టి మనుషులు కట్టిన అపురూప కట్టడమని విన్‌స్టన్ చర్చిల్ అన్నారు.
5. మన దేశంలో నూతన బానిసత్వానికి నాంది వంటిది అని నెహ్రూ ఉద్ఘాటించారు.
6. భారత ప్రజలపై బ్రిటిష్ ప్రభుత్వం బలవంతంగా రుద్దిన చట్టమని కె.టి.షా చెప్పారు.

ఆగస్టు ప్రతిపాదన-1940: అప్పటి వైస్రాయ్ లిన్‌లిత్ గో 1940 ఆగస్టున కొన్ని ప్రతిపాదనలు చేశారు. వాటిలోని ముఖ్యాంశాలు.

- రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఇండియాకి అధినివేశ ప్రతిపత్తి కల్పిస్తారు.
- ప్రాంతీయ ప్రభుత్వాలకు శాసన నిర్మాణ శాఖలు రూపొందించారు.
- ఈ కమిటీ సూచనల మేరకు రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పడింది.

క్రిప్స్ రాయబారం - 1942: రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సైన్యాల తరఫున భారత సైన్యాలు పాల్గొనాలి. దానికిగానూ

1. రాజ్యాంగ నిర్మాణసభను ఏర్పాటు చేస్తారు.
2. స్వయం ప్రతిపత్తితో కూడిన పాలనా వ్యవస్థను ఇస్తారు.

- ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తిరస్కరించింది.
- క్రిప్స్ రాయబారాన్ని దివాలా తీసిన బ్యాంకు చెక్కు మీద ముందు తేదీ వేసి ఇచ్చినదిగా గాంధీ అభివర్ణించారు.
- క్రిప్స్ రాయబారాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ బొంబై సమావేశంలో క్విట్ఇండియా తీర్మానాన్ని చేసింది.

క్విట్ ఇండియా ఉద్యమం-1942: బ్రిటిష్ వారు ఇండియాను వదిలివెళ్లాలని డిమాండ్ చేసింది. ఈ ఉద్యమకాలంలో ఇచ్చిన నినాదాలు...

1. డూ (లేదా) డై (విజయమో వీర స్వర్గమో) - గాంధీ
2. క్విట్ ఇండియా - భారత జాతీయ కాంగ్రెస్
3. డివైడ్ - క్విట్ (విభజించండి - వెళ్లిపోండి) - ముస్లిం లీగ్
4. స్ట్రెంథ్ అవర్ ఫోర్స్ అండ్ క్విట్ (మా బలాన్ని పెంచండి, వెళ్లిపోండి)- స్వదేశీ సంస్థానాలు.

సి.ఆర్.ఫార్ములా - 1944: కాంగ్రెస్, ముస్లిం లీగ్‌ల మధ్య ఐక్యత సాధించడం ద్వారా స్వాతంత్ర్య సిద్ధిని పొందవచ్చుననే ఉద్దేశంతో రాజగోపాలచారి ఈ పథకాన్ని రూపొందించారు.

- స్వాతంత్ర్యానంతరం ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పాకిస్థాన్ ఏర్పాటు.
- మైనారిటీ ప్రజాభిప్రాయం ద్వారా పాకిస్థాన్ నిర్ణయం జరుగుతుంది.
- దీనిని కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు రెండూ విమర్శించాయి.
- రెండో ప్రపంచయుద్ధం అనంతరం బ్రిటన్‌లో జరిగిన ఎన్నికల్లో లేబర్‌పార్టీ నాయకుడైన క్లెమెంట్ అట్లీ బ్రిటిష్ ప్రధాని అయ్యారు. ఈయన బ్రిటన్ పార్లమెంటులో ఇండియాకు స్వాతంత్ర్యం ఇవ్వబోతున్నామని ప్రకటన చేశారు. అట్లీ మంత్రివర్గంలోని ముగ్గురు సభ్యులను భారతదేశానికి పంపించారు. దీనినే మంత్రి త్రయ రాయబారం అంటారు.

వేవెల్ ప్రణాళిక-1945: నాటి గవర్నర్ జనరల్ దీనిని రూపొందించారు. దేశ సార్వభౌమాధికారం, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ, రక్షణ వంటి జాతీయ ప్రాముఖ్యమున్న అంశాలపై బ్రిటిష్ ప్రభుత్వానికి అధికారం కల్పించి మిగిలిన అంశాలను భారతీయులకు అధికారం ఇవ్వడం. ఇండియాలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఒక యుద్ధ సలహా మండలిని ఏర్పాటు చేయడం. వైస్రాయ్ కార్యనిర్వాహక వర్గం జాతీయ ప్రభుత్వంగా వ్యవహరిస్తుంది.

సిమ్లా సమావేశం-1945: కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య సయోధ్యను భూలాభాయ్ దేశాయ్, లియాఖత్ అలీఖాన్ మధ్య సామరస్యం కుదర్చడం దీని లక్ష్యం.

- పాకిస్థాన్ ప్రస్తావన లేదని ముస్లింలీగ్, స్వాతంత్ర్యంపై నిర్మాణాత్మక ప్రతిపాదన లేదని కాంగ్రెస్ ఈ సమావేశాన్ని బహిష్కరించాయి.



వి.చైతన్యదేవ్,
పోటీ పరీక్షల నిపుణులు

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/CUx7yJoలో చదవండి.

ఓయూలో సెకండ్ ఫేజ్ అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జీ రామిరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్(పీజీఆర్ఆర్‌సీడీఈ)- డిగ్రీ, పీజీ, అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా, అడ్వాన్స్‌డ్ డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికిగాను 2023-24 సెకండ్ ఫేజ్ (2024 ఫిబ్రవరి అకడమిక్ సెషన్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ప్రోగ్రామ్‌లను ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడీఎల్) విధానంలో నిర్వహిస్తారు. ఇవి రెగ్యులర్ డిగ్రీకి సమానం.

డిగ్రీ: బీఏ, బీఏ(మేథమెటిక్స్&స్టాటిస్టిక్స్), బీకాం(జనరల్), బీబీఏ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

పీజీ

- **ఎంబీఏ, ఎంసీఏ:** ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. వీటిని ఇంగ్లీష్ మాధ్యమంలో చదవాలి. కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఎంసీఏ ప్రోగ్రామ్‌నకు మాత్రం ఇంటర్/డిగ్రీ స్థాయిలో మేథమెటిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. టీఎస్ ఐసెట్ 2023/ఏపీ ఐసెట్ 2023 అర్హత ఉండాలి. లేదంటే 2024 ఫిబ్రవరిలో ఓయూ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది.
- **ఎంఏ:** ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీష్, ఫిలాసఫీ, సోషియాలజీ, పబ్లిక్ పర్సనల్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ స్పెషలైజేషన్‌లకు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. హిందీ, ఉర్దూ స్పెషలైజేషన్‌లకు ఆ మాధ్యమాల్లో పదోతరగతి వరకు చదివి ఉండాలి. లేదంటే డిగ్రీ స్థాయిలో ఆ లాంగ్వేజ్‌ను ప్రధాన సబ్జెక్టుగా చదివి ఉండాలి.
- ఎంకాం ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.
- **ఎమ్మెస్సీ:** ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. డిగ్రీ(మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్)/బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు అర్హులు.

అడ్వాన్స్‌డ్ డిప్లొమా: ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. మేథమెటిక్స్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్, బయోఇన్ఫర్మాటిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, డేటా సైన్స్, అంత్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. బయోఇన్ఫర్మాటిక్స్‌కు మాత్రం కనీసం 50 శాతం మార్కులతో బీఎస్సీ/ బీఎస్సీ అగ్రికల్చర్/ బీఫార్మసీ/ బీవీఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఎంబీబీఎస్/ బీడీఎస్/ బీఏఎంఎస్/ బీయూఎంఎస్/ బీహెచ్ఎంఎస్/బీఈ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవాలి.

అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా: ఇందులో ప్రధాన స్పెషలైజేషన్ వేదిక్ ఆస్ట్రాలజీ. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి. తెలుగు మాధ్యమంలో చదవాలి. వేదిక్ ఆస్ట్రాలజీ విభాగంలో డిప్లొమా/అడ్వాన్స్‌డ్ డిప్లొమా/పీజీ డిప్లొమా ఉత్తీర్ణులు అర్హులు.

డిప్లొమా: ప్రోగ్రామ్ స్పెషలైజేషన్ వేదిక్ ఆస్ట్రాలజీ. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. తెలుగు మాధ్యమంలో చదవాలి. ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.

సర్టిఫికెట్ కోర్సు: స్పెషలైజేషన్ యోగ. ప్రోగ్రామ్ వ్యవధి ఆర్నెల్లు. ఆంగ్ల మాధ్యమంలో చదవాలి. పదోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు అర్హులు.

- **అడ్మిషన్స్‌కు చివరి తేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** osmania.ac.in

ఐఐఎఫ్‌టీలో ఆన్‌లైన్ ప్రోగ్రామ్

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ)- 'ఎక్స్‌పరిమెంటల్ ప్రోగ్రామ్ ఆన్ ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది మూడు వారాల వ్యవధి గల ఆన్‌లైన్ ప్రోగ్రామ్. ఇందులో ఆరు ఎక్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లేస్‌ల విజిట్ కూడా ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌లో మూడు ఫేజ్‌లు ఉంటాయి. మొదటి మూడు వారాలను మొదటి ఫేజ్‌గా; నాలుగు, అయిదు వారాలను రెండో ఫేజ్‌గా; చివరి రెండు వారాలను మూడో ఫేజ్‌గా పరిగణిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా వారాంతాల్లో లైవ్ ఆన్‌లైన్ ఇంటరాక్టివ్ సెషన్స్, కేస్ స్టడీ అనాలిసిస్, అసెస్‌మెంట్‌లు ఉంటాయి. మిడిల్/సీనియర్ లెవెల్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు, ఆంత్రప్రెన్యూర్స్, ఎక్స్‌పోర్ట్ సర్వీసెస్ ప్రొఫెషనల్స్ దరఖాస్తు చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం రిపోర్ట్‌లు సబ్మిట్ చేసినవారికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.

- **ప్రోగ్రామ్ ఫీజు:** రూ.20,000
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 14
- **వెబ్‌సైట్:** iift.ac.in

జేఎన్‌టీయూహెచ్‌లో పీహెచ్‌డీ



హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూహెచ్)- పీహెచ్‌డీ రీసెర్చ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఫుల్ టైం, పార్ట్ టైం(ఎక్స్‌టర్నల్/ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్) కేటగిరీల్లో అడ్మిషన్స్ ఇస్తారు. యూజీసీ, సీఎస్ఐఆర్, డీఎస్‌టీ ఇన్‌స్పయిర్, ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత పొందిన వారు; నెట్/జీప్యాట్/ గేట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్న వారు ఫుల్ టైం ప్రోగ్రామ్‌నకు అప్లయ్ చేసుకోవచ్చు. ఇంటర్వ్యూ, రీసెర్చ్ పబ్లికేషన్స్ వెయిటేజీ, ప్రపోజ్డ్ రీసెర్చ్ వర్క్ ప్రజంటేషన్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. జేఆర్ఎఫ్ అర్హత/జాతీయ పరీక్ష స్కోర్ లేనప్పటికీ యూనివర్సిటీ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాసి ఎక్స్‌టర్నల్ ప్రోగ్రామ్‌లో చేరవచ్చు.

విభాగాలు-స్పెషలైజేషన్‌లు

- **ఇంజనీరింగ్:** సివిల్, మెకానికల్, మెటలర్జికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్
- **సైన్స్ అండ్ టెక్నాలజీ:** బయోటెక్నాలజీ, కెమికల్ సైన్సెస్-కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, వాటర్ రిసోర్సెస్ & ఎర్త్ అండ్ అట్మాస్ఫిరిక్ సైన్సెస్.
- **మేనేజ్‌మెంట్ సైన్స్:** మేనేజ్‌మెంట్
- ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్ కేటగిరీలో మేథమెటిక్స్, ఫిజిక్స్, ఫైనాన్స్ స్పెషలైజేషన్‌లు కూడా ఉన్నాయి.

అర్హత వివరాలు: ఇంజనీరింగ్ స్పెషలైజేషన్‌లకు సంబంధిత బ్రాంచ్‌లో బీఈ/బీటెక్/ఏఎంఐఈతో పాటు ఎంఈ/ఎంటెక్/ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషలైజేషన్‌లకు సంబంధిత సబ్జెక్టులతో ఎమ్మెస్సీ/ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ స్పెషలైజేషన్‌కు బీఫార్మసీతోపాటు ఎంఫార్మసీ/ఫార్మాడీ పూర్తి చేసి ఉండాలి. మేనేజ్‌మెంట్ విభాగానికి ఎంబీఏ ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థులందరికీ పీజీ స్థాయిలో కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి. దివ్యాంగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు చాలు.

- **దరఖాస్తు ఫీజు:** ఫుల్ టైం ప్రోగ్రామ్‌నకు రూ.1500; ఎక్స్‌టర్నల్ ప్రోగ్రామ్‌నకు రూ.1000; ఇండస్ట్రియల్ ఎగ్జిక్యూటివ్స్ ప్రోగ్రామ్‌నకు రూ.5000
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** www.jntuh.ac.in

నవ్య | చిత్రజ్యోతి

అభినందనల వెల్లువలో తడిసి ముద్దయిన అంజనీపుత్రుడు

పద్మవిభూషణుడిపై అభినందనల కుంభవృష్టి కురిసింది. అభిమానులు, ఆత్మబంధువులతో మెగా నివాసం కిటకిటలాడింది. సినీ రాజకీయ ప్రముఖులతోపాటు బంధు, మిత్ర, సపరివారమంతా అభినందన చందనాలతో మెగాస్టార్‌ని అభిషేకించింది. భారతరత్నకు ఒక్కడుగు దూరంలోనే ఉన్న అంజనీపుత్రుడు ఆనందాతిశయాలతో కళకళలాడిపోయారు. తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అగ్రనిర్మాత దిల్‌రాజుతో సహా మెగా నివాసానికి వచ్చి చిరంజీవికి శుభాభినందనలు అందించారు. నేరుగా వందలాది మంది ఆయన్ను అభినందిస్తే.. మీడియా, సాంఘికమాధ్యమాల ద్వారా లక్షలాదిమంది మెగాస్టార్‌కి జేజేలు పలికారు.



విశ్వంభరతో విజయ పరంపర కొనసాగించాలి

కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డులకు ఎంపికైన వారికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని చిరంజీవి నివాసానికి నిర్మాత దిల్ రాజుతో కలిసి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనంతరం మెగాస్టార్‌తో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పునాదిరాళ్లు సినిమాతో చిరంజీవి తన ప్రస్థానాన్ని ప్రారంభించారని, త్వరలో విడుదల కాబోయే విశ్వంభరతో విజయ పరంపర కొనసాగిస్తారన్నారు. రక్తదానం, నేత్రదానం ద్వారా కోట్లాది మంది గుండెల్లో మెగాస్టార్ చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రశంసించారు.



నాకు దక్కిన ప్రతి గౌరవం అభిమానులదే

- చిరంజీవి

దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారానికి నేను ఎంపికయ్యానని తెలిసినప్పుడు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో అర్థంకాలేదు. షాక్‌లో ఉండిపోయాను. నిజంగా చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఈ గౌరవానికి కారణం నా అభిమానులే. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా.. నన్ను అన్నలా, బిడ్డలా, సొంత మనిషిగా భావించే కోట్లాది మంది అభిమానులు నాకు ఉండటం నా పూర్వజన్మ సుకృతం. నీడలా నాతో నడిచే కోట్లాది అభిమానుల ప్రేమ, ఆదరణ.. నా సినీకుటుంబం అండదండలు ఈ రోజు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. నాకు దక్కిన ప్రతి గౌరవం వారిదే. 45ఏళ్ల సినీ ప్రయాణంలో విభిన్నమైన పాత్రల ద్వారా వినోదం పంచడానికి శాయశక్తులా ప్రయత్నిస్తూనే ఉన్నాను. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన సమాజం కోసం ఎంతోకొంత చేయాలనే తాపత్రయం నాకెప్పుడూ ఉంటూనేవుంది. అందుకే సేవ చేసి రుణం తీర్చుకుంటున్నాను. వాళ్లిస్తున్న దానితో పోలిస్తే నేను చేస్తున్నది గోరంతే. ఈ నిజం ప్రతిక్షణం నాకు గుర్తొస్తూనేవుంటుంది. అదే నన్ను బాధ్యతగా ముందుకు నడిపిస్తూవుంది. ఇంతటి ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి నన్ను ఎంపికచేసిన భారతప్రభుత్వానికీ, ప్రధాని నరేంద్రమోడీగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

తండ్రిగా మీ పాత్ర ఓ అద్భుతం


భారతీయ సినిమాపై ముద్ర.. అసంఖ్యాక అభిమానులను ప్రేరేపించడంలో మీపాత్ర అనితరసాధ్యమైనది. ఓ బాధ్యతగల పౌరునిగా నన్ను తీర్చిదిద్దడంలో తండ్రిగా మీ పాత్ర ఓ అద్భుతం. పవిత్రమైన నాదేశ నిష్కళంక పౌరులు మీరు. మిమ్మల్ని ఈ స్థాయిలో గుర్తించిన భారతప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- రామ్‌చరణ్

గీతా ఆర్ట్స్‌లో మరోసారి బోయపాటి

కొన్ని కాంబినేషన్స్ గురించి వినగానే బ్లాక్‌బస్టర్ హిట్ ఖాయం అనిపిస్తుంది. అచ్చం అలాంటి కాంబినేషనే దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్‌లది. వీరిద్దరి కలయికలో అల్లు అర్జున్ హీరోగా 2016లో 'సరైనోడు' చిత్రం వచ్చిన సంగతి విదితమే. మాసివ్ బ్లాక్‌బస్టర్‌గా ఆ చిత్రం నిలిచి అత్యధిక వసూళ్లు సాధించింది. ఇప్పుడు మళ్లీ బోయపాటి దర్శకత్వంలోనే మరో చిత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు అరవింద్. అయితే ఇందులో హీరో ఎవరన్నది త్వరలో ప్రకటిస్తారు. వైవిధ్యమైన వాణిజ్య కథాంశాలను అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించి ఎన్నో విజయాలు సొంతం చేసుకున్న అల్లు అరవింద్ మరో హిట్ సినిమా తీయాలనే తపనతో ఈ చిత్ర నిర్మాణ సన్నాహాలు ప్రారంభించారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరికొన్ని వివరాలు తెలియజేస్తామని దర్శకనిర్మాతలు చెప్పారు.





విభిన్న కోణాల్లో మాస్ మహారాజా

గణతంత్రదినోత్సవ సందర్భంగా రవితేజ నటించిన రెండు సినిమాలకు చెందిన ప్రమోషన్స్ విడుదలయ్యాయి. ఈ రెండు సినిమాల్లో ఒకటి హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'మిస్టర్ బచ్చన్'కాగా, రెండోది కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొంది, ఫిబ్రవరి 9న విడుదల కానున్న 'ఈగల్'. ఈ రెండు సినిమాలకూ నిర్మాత ఒకరే కావడం విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్ ఈ చిత్రాలను నిరిస్తున్నారు. ఇక 'మిస్టర్ బచ్చన్' విషయానికొస్తే.. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేయగా, ఆ పోస్టర్‌లో రవితేజా బ్లూ షర్ట్, బ్యాగీ ఫ్యాంట్లో వింటేజ్ లుక్‌లో కనిపిస్తున్నారు. రవితేజతో పాటు ఆ పోస్టర్‌లో కనిపిస్తున్న బిల్డింగులు, కార్లు ఎయిటీస్, నైన్‌టీస్ నాటి వాతావరణాన్ని తలపిస్తున్నాయి. 'నామ్ తో సునా హోగా' అనే ట్యాగ్‌తో రూపొందుతోన్న 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. షూటింగ్ ప్రస్తుతం కారంపూడిలో జరుగుతోంది. మిక్కీ. జె.మేయర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అయనంక బోస్. 'ఈగల్' విషయానికొస్తే.. దావ్‌జాంద్ స్వరపరిచిన 'ఈగల్స్ ఆన్ హిస్ వే..' అంటూ సాగే పాటను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రవితేజ పోషిస్తున్న సహదేవ్ పాత్ర వైల్డ్ నేచర్‌ని పాట రాసిన జార్జినా మాథ్యూ సాహిత్యం అద్దంపడుతోంది. తనే స్వయంగా ఆలపించడం విశేషం. ఈ పాట విజువల్స్ రవితేజ కిల్లర్ అవతార్‌ని చూపిస్తున్నాయి. రవితేజ విభిన్న కోణాలున్న పాత్రను ఇందులో పోషించారని దర్శకుడు చెబుతున్నారు. అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రంలో నవదీప్, మధుబాల కీలక పాత్రలు పోషిస్తున్నారు.

దోచుకోవడానికి వస్తున్న నితిన్

'డబ్బు చాలా చెడ్డది. రూపాయీ రూపాయీ నువ్ ఏం చేస్తావ్ అంటే అన్నదమ్ముల మధ్య, అక్క చెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతాను అంటది. అన్నట్లే చేసింది. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ములు, ఆభరణాలేసుకున్నోళ్లంతా నా అక్కా చెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే, ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు. అయినా నేను హర్ట్ అవడం లేదు. ఎందుకంటే అయినవాళ్ల దగ్గర డబ్బులు తీయడం నా హక్కు. మై బేసిక్ రైట్. బికాజ్ ఇండియా ఈజ్ మై కంట్రీ. ఆల్ ఇండియన్స్ ఆర్ మై బ్రదర్స్ అండ్ సిస్టర్స్..' ఈ హ్యూమరెస్ డైలాగ్ చెబుతున్నది ఎవరో తెలుసా.. నితిన్. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న భారీ చిత్రంలో నితిన్ ఇలా దొంగ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'రాబిన్‌హుడ్' అనే టైటిల్ పెట్టినట్లు దర్శకనిర్మాతలు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్లింప్స్‌ను కూడా విడుదల చేశారు. నితిన్, వెంకీ కుడుముల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సినిమాలో నితిన్ గెటప్, నటన ఎంటర్‌టైనింగ్ గా ఉంటాయని దర్శకుడు చెప్పారు. సరికొత్త పాత్రలో ఆయన్ని ప్రజెంట్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సినిమాటోగ్రఫీ: సాయి శ్రీరామ్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి, కళ: రామ్ కుమార్, నిర్మాతలు: నవీన్ యర్నేని, వై.రవిశంకర్.



'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Hbk8jFH లో చదవండి.



బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ తుళ్ళూరు రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రాజ్యాంగం అంటే ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు

● 1501 వ వరోజు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, జనవరి 26: భారత రాజ్యాంగం అమలు జరగిన రిపబ్లిక్ డే రోజున కూడా రైతులకు విముక్తి లేదని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు భూములిచ్చిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ఒప్పందం చేసుకొని రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వానికి భూములిచ్చామన్నారు. చట్ట వ్యతిరేకంగా అమరావతిని కాదని, మూడు రాజధానులని సీఎం జగన్‌రెడ్డి ప్రకటన చేయటం అప్రజాస్వామికమన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1501వ రోజుకు చేరుకున్నాయి. రిపబ్లిక్ డే సందర్భంగా తుళ్లూరు రైతు ధర్నా శిబిరం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. తెల్లదొరల మాదిరిగా సీఎం జగన్‌రెడ్డి పాలన చేస్తున్నాడన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. తుళ్లూరు, మందడం, వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం, ఉద్దండ్రాయునిపాలెం, వెలగపూడి తదితర రాజధాని గ్రామాలలో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

● మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ



మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ

కొల్లిపర, జనవరి26: గుంటూరు పార్లమెంట్ పరిధిలో పొన్నూరు నియోజకవర్గం వడ్లమూడిలో ఈనెల 29వతేదీన జరిగే టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ, తెనాలి నియోజకవర్గ పరిశీలకుడు కొనకళ్ల నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పిడపర్తిపాలెంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు బొల్లు యోగానందచటర్జీ, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని దించేందుకు.. రా కదలిరా

● బహిరంగ సభకు ఏర్పాట్లు ముమ్మరం ● ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



వడ్లమూడిలో సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న నరేంద్ర కుమార్, టీడీపీ, జనసేన కీలక నాయకులు

చేబ్రోలు, జనవరి 26: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు రా కదలి రా సభలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. మండలంలోని వడ్లమూడి గ్రామంలో ఈ నెల 29వ తేదీన జరగనున్న రా కదలిరా బహిరంగ సభ ప్రాంగణాన్ని శుక్రవారం టీడీపీ, జనసేన నాయకులు పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ క్వారీ బాల కోటేశ్వరస్వామి ఆశీస్సులతో సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఓటమి తప్పదని గ్రహించిన జగన్‌మోహన్ రెడ్డి అసత్య ప్రచారాలకు దిగారని ఆరోపించారు. కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని అన్నారు. సత్తెనపల్లిలో మనిషి చనిపోతే ఇచ్చే పరిహారంలో కూడా మంత్రి రాంబాబు కమీషన్ తీసుకునే స్థాయికి దిగజారారని దుయ్యబట్టారు. పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పెద్దఎత్తున గ్రావెల్ దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధిని శూన్యం చేసారన్నారు. రా కదలిరా సభలో చంద్రబాబు స్పందిస్తున్న ప్రశ్నలతో పాలకులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే అజెండాగా టీడీపీ, జనసేన పొత్తు సాగిస్తున్నట్లు చెప్పారు. ప్రత్తిపాడు ఇన్‌చార్జి బి .రామాంజనేయులు మాట్లాడుతూ జగన్‌కు అన్ని వర్గాల ప్రజలు గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నాట్స్ మాజీ అధ్యక్షుడు మన్నవ మోహన కృష్ణ, గుంటూరు తూర్పు ఇన్‌చార్జి నసీర్ అహ్మద్, పోతినేని శ్రీనివాస్, సుఖవాసి శ్రీనివాసరావు తదితర టీడీపీ నాయకులతో పాటు నాయిబ్ కమల్, చెందు శ్రీరాములు, వల్లంశెట్టి శ్రీధర్, ఎర్రసాని నాగభూషణం తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సభా ప్రాంగణానికి ఎన్‌టీఆర్ పేరు..

ఈ నెల 29వ తేదీన వడ్లమూడిలో జరిగే రా కదలి రా బహిరంగ సభా ప్రాంగణానికి ఎన్టీఆర్ సభా ప్రాంగణంగా టీడీపీ, జనసేన నాయకులు పేరు పెట్టారు. సభా వేదిక కోసం సుమారు మూడెకరాలు, హెలిప్యాడ్ కోసం 2.50 ఎకరాలు, ప్రజలు సభా ప్రాంగణంలో ఆశీనులయ్యేందుకు 25 ఎకరాలు భూమిని ఇప్పటికే చదును చేశారు. వీఐపీ గ్యాలరీలు, హెలిప్యాడ్ ఏర్పాట్ల పనులను శుక్రవారం ప్రారంభించారు. సభావేదిక ప్రాంగణానికి ఉన్న పలు రహదారుల్లో వాహనాలు పార్కింగ్ చేసుకునేలా సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను నరేంద్ర కుమార్ దగ్గర ఉండి పరిశీలిస్తున్నారు.

వైసీపీ ముఖ్య నేతలు.. టీడీపీలోకి..

● పార్టీని వీడుతున్న దుగ్గిరాల వైసీపీ ముఖ్య నాయకులు

● లోకేశ్ సమక్షంలో చేరికలు

● రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ క్యాడర్



పాటిబండ్ల కృష్ణప్రసాద్ | యేళ్ల జయలక్ష్మి | యడ్ల వెంకట్రావు | కొరిటాల సురేష్ | పాటిబండ్ల హరిప్రసాద్ | కొండూరు ముత్తయ్య

దుగ్గిరాల, జనవరి 26: మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలానికి చెందిన వైసీపీ ముఖ్యనేతలు టీడీపీలో చేరేందుకు సిద్ధం అయ్యారు. వైసీపీలోని కొందరు నాయకులు ఇప్పటికే టీడీపీలో చేరారు. వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి ఇంటికి వచ్చి వైసీపీలోనే కొనసాగాలని కోరినప్పటికీ తమ నిర్ణయం మార్చుకునే ప్రసక్తే లేదని ముఖానే చెప్పేయడం ఆ పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదు. తాజాగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా 14 ఏళ్ల పాటు కొనసాగి, జడ్పీటీసీగా 80 ఏళ్ల వయస్సులో విజయం సాధించి ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులు, చిలువూరు గ్రామానికి చెందిన యడ్ల వెంకట్రావు(పెద్దాయన) టీడీపీలో చేరనున్నారు. చిలువూరు గ్రామ మాజీసర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మితో పాటు, పెదపాలెం సర్పంచ్, దుగ్గిరాల యార్డు మాజీ ఛైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, గత 18 ఏళ్లుగా దుగ్గిరాల సొసైటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్న వైసీపీ ముఖ్యనాయకుడు పాటిబండ్ల హరిప్రసాద్, మార్కెట్ యార్డు మాజీఛైర్మన్ కొండూరు ముత్తయ్య, పెనుమూలి సొసైటీ ఛైర్మన్ కొరిటాల సురేష్, తుమ్మపూడికి వైసీపీ ముఖ్యనాయకుడు వాసిరెడ్డి లీలాప్రసాద్‌లు కూడా శనివారం మధ్యాహ్నం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకోనున్నారు. శృంగారపురం సర్పంచ్ సుధారాణి, పెనుమూలి సర్పంచ్ కొరిటాల పద్మావతి, మాజీసర్పంచ్ కొరిటాల సురేష్, పేరుకలపూడి, శృంగారపురం, కేఆర్‌కొండూరు, వీర్లపాలెం, గొడవర్రు, పెదకొండూరు తదితర గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు సైతం వారి ముఖ్య అనుచరులతో కలిసి టీడీపీలో చేరనున్నారు.

అభివృద్ధి కనుచూపుమేరలో కానరాకనే..

వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అభివృద్ధి మచ్చుకైనా ప్రజలకు చూపలేకపోయారని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు యేళ్ల జయలక్ష్మి అన్నారు. వైసీపీని వీడి విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో భవిష్యత్ ప్రయాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రాజకీయ ప్రాధాన్యం ఉన్న కుటుంబంలో నుంచి వచ్చానని, తాత యడ్ల సాంబయ్య, మామ నాగేశ్వరరావులు సర్పంచ్‌లుగా విలువలతో పనిచేశారని, వారి స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. వైసీపీలో ఉంటూ అవమానాలు ఎదుర్కొన్నామని, గ్రామాల్లో అభివృద్ధి లేకపోవడం, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సైతం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోవడం ఇష్టం లేకనే పార్టీని వీడాల్సి వచ్చిందన్నారు. పార్టీకోసం అవమానాలు దిగమింగుకుని పార్టీకోసం పనిచేస్తున్నప్పటికీ తమ మాటకు విలువలేకుండా పోయిందన్నారు. ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధి గురించి మాట్లాడలేని పరిస్థితి నెలకొందన్నారు. నాలా ఇంకా ఎంతోమంది అన్నీ దిగమింగుకుని కొనసాగుతున్నారన్నారు.

ఎలాంటి నిధుల మంజూరు లేదు..

పరిసర పదిగ్రామాల్లో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన పెదపాలెం ప్రస్తుత సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, దుగ్గిరాల నియోజకవర్గం ఉండగా అప్పటి ఎమ్మెల్యే వెంకటరెడ్డి నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తొలుత ఎంపీటీసీగా గెలుపొందానని, 2001, 2007 పెదపాలెం గ్రామసర్పంచ్‌గానూ, 2005లో మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గానూ కొనసాగానన్నారు. తమ కుటుంబం నుంచి పాటిబండ్ల ధనలక్ష్మి ఎంపీటీసీగాను గెలుపొందారని, ప్రజల్లో టీడీపీ పట్ల పెరుగుతున్న ఆదరణతోనే ఆ పార్టీలో చేరుతున్నామన్నారు.

18 ఏళ్లుగా దుగ్గిరాల సొసైటీ ఛైర్మన్‌గా..

మండలంలో 14గ్రామాలకు ఒకే సొసైటీగా ఉన్న దుగ్గిరాల సొసైటీకి 18ఏళ్లుగా ఛైర్మన్‌గా కొనసాగుతున్న పాటిబండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ లోకేశ్ మంగళగిరిలో ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ పేదలు, బడుగులకోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి టీడీపీ చేరాలని నిర్ణయించుకున్నానన్నారు.

టీడీపీలోకి భారీ చేరికలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

దుర్గి, జనవరి 26: మండలంలోని అడిగొప్పులలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీకి చెందిన సుమారు 100 కుటుంబాలు టీడీపీలోకి చేరారు. వీరిని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గమంతా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బ్రాండ్ పేరుతో మద్యం విచ్చలవిడిగా నడుస్తోందని ఆరోపించారు. కొండలు, గుట్టలను కొల్లగొడుతూ అక్రమ సంపాదన చేస్తున్నారన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ పిన్నెల్లి సోదరులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నా ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ సుమారు 100కు పైగా సంక్షేమ పథకాలు ఎత్తివేశారన్నారు. సొంత చెల్లిని, తల్లిని దుర్మార్గంగా బయటకు పంపిన కఠినాత్ముడని, అలాంటి వారి మాయమాటల్లో మరలా పడితే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. గుక్కెడు నీరు కూడా ఇవ్వని అసమర్థుడు ఈ ఎమ్మెమల్యే అన్నారు. తాము అధికారంలోకి రాగానే చర్చి పునరుద్ధరణ చేస్తానని, నీటి ట్యాంకరు ఏర్పాటు చేసి నీటిని అందించడంతోపాటు ఎస్సీ, ఎస్టీ కాలనీలో సైడు కాలువలతోపాటు సీసీ రోడ్లు నిర్మిస్తామని హామీనిచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని, ఇబ్బందులు పడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

35 మంది ఎంపీడీవోల బదిలీలు

గుంటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 35 మంది ఎంపీడీవోలను ఇతర జిల్లాలకు పంచాయతీరాజ్ శాఖ బదిలీ చేసింది. కృష్ణా జిల్లాకు షేక్ మెహబూబ్ సుభాని, జి.చంద్రశేఖర్‌రావు, డి.రాంబాబు, ఐ.సత్యన్నారాయణ, ఎన్.నాగలక్ష్మి, బి.మారుతిశేషమాంబ, కె.శివపార్వతి, ఎ.శ్రీరమ్య, ఎ.దీప్తి, పి.ఉమాదేవి, ఎన్.వెంకటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావులను బదిలీ చేసింది. ప్రకాశం జిల్లాకు బి.బాబురావు, పీజే విలియమ్స్, పి.శివసుబ్రహ్మణ్యం, షేక్ గౌసియాబేగం, కె.సమతవాణి, వై.హనుమరెడ్డి, ఫణికుమార్ నాయక్, యూబీ వరప్రసాద్, పి.పుట్టారెడ్డి, పీఎస్ పద్మాకర్, బి.శ్రీనివాసరెడ్డి, కె.నరసింహారావు, జి.కాశయ్య, కె.మాధ్యూబాబు, జీవీ సత్యన్నారాయణ, పి.సీతారామయ్య, ఎం.శ్రీదేవి, టి.సుగుణమ్మ, వి.విజయలక్ష్మి, ఎం.శోభారాణి, వై.రాజగోపాల్, వై.మహాలక్ష్మి, బి.మహేష్‌బాబులను బదిలీ చేసింది.

మేఘాలయపై ఉత్తరప్రదేశ్ రికార్డు విజయం



అల్మాస్ భరద్వాజ్

మంగళగిరి సిటీ, జనవరి 26: మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి బీసీసీఐ అండర్-23 మహిళల వన్డే క్రికెట్ టోర్నీ గ్రూపు-డీ మ్యాచ్‌లు ఆరంభమయ్యాయి. తొలిరోజు మేఘాలయపై ఉత్తరప్రదేశ్ మహిళల జట్టు పది వికెట్ల తేడాతో రికార్డు విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మేఘాలయ జట్టు 28.4 ఓవర్లలో కేవలం 64 పరుగులు మాత్రమే చేసి ఆలౌటయింది. మేఘాలయ బ్యాటర్లు మ్యాన్సి, చియాంచి చెరో 16 పరుగులు చేయగా, ఉత్తరప్రదేశ్ బౌలర్ అల్మాస్ భరద్వాజ్ 8 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరప్రదేశ్ జట్టు 7.4 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 66 పరుగులు చేసింది. బబితా యాదవ్ అత్యధికంగా 26 పరుగులు చేసింది. తదుపరి మ్యాచ్ బరోడా, మేఘాలయ జట్ల మధ్య ఈ నెల 28వ తేదీన జరుగనుంది.

టీడీపీలో చేరిన కొలికపూడి శ్రీనివాసరావు



గుంటూరు, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో శుక్రవారం పలువురు నేతలు పార్టీలో చేరారు. కొలికపూడితో పాటు, కడప జిల్లా కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, ఆదోనికి చెందిన ఏసీ శ్రీకాంత్‌రెడ్డిని అధినేత చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో విధ్వంసకర పాలనకు చరమగీతం పాడేందుకు, టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రం కోసం, యువత భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

పాత్రికేయులపై ఉపా చట్టం ప్రయోగించడం అప్రజాస్వామికం

● కేరళ ప్రముఖ పాత్రికేయుడు సిద్దిక్ కప్పన్



మాట్లాడుతున్న సిద్దిక్ కప్పన్, పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), జనవరి 26: ప్రజల సమస్యలను, వాస్తవ దృక్కోణం నుండి ప్రపంచానికి తెలియజేయడమే నేరంగా భావించి తనపై "ఉపా"మనీ లాండరింగ్ కేసులు పెట్టారని ప్రముఖ కేరళ జర్నలిస్టు సిద్దిక్ కప్పన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) సంయుక్త ఆధ్వర్యంలో బ్రాడీపేట యుటిఎఫ్ హాలులో శుక్రవారం 'సిద్దిక్ కప్పన్'తో కొన్ని గంటలు అనే అంశంపై సభ నిర్వహించారు. సిద్దిక్ కప్పన్ మాట్లాడుతూ 28 నెలలు జైలులో ఉన్నామని, జైలులో దుర్భర పరిస్థితులు ఉన్నాయని, రాజ్యమే కాకుండా అధికారులు కూడా ఫాసిస్ట్ స్వభావాన్ని సంతరించుకుంటున్నారని వివరించారు.. ఇంత నిర్బంధ పరిస్థితుల్లోను దేశంలో అవగాహన పరిస్థితులు కనిపించాయని, పెరుగుతున్న నిర్బంధాన్ని, ఫాసిజాన్ని పౌర హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం కొన్ని సంఘాలు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. సభలో ప్రజా సంఘాల నాయకులు రమాసుందరి, విష్ణు, బి. పద్మ, రమేష్, పట్నాయక్, ప్రత్యూష సుబ్బారావు, యు. గనిరాజు, రెహనా, ఎం. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గురజాలలో.. మెగా జాబ్‌మేళా

● యరపతినేని ఆధ్వర్యంలో ఏర్పాటు

● 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు



పిడుగురాళ్ల, జనవరి 26: గురజాల నియోజకవర్గానికి చెందిన యువతీ యువకులకు ఐటీ, నాన్ ఐటీ కంపెనీల ద్వారా సుమారు 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నేడు జరుగనుంది. గురజాల సమీపంలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేశారు. టెక్ మహీంద్ర, ఫ్లిప్‌కార్ట్, పేటీఎం, హీరో, కాల్‌ఫర్‌జాబ్, ఎసెన్చర్, డిక్సాన్, డైఫిల్, హెటిరోఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ, అపోలో, ఐసీసీఎస్, జయభేరి, యురేఖా తదితర కంపెనీలు కూడా జాబ్‌మేళాలో పాల్గొననున్నాయి. నాలుగు రోజుల వ్యవధిలోనే సుమారు 1500 మందికి పైగా యువతీ యువకులు ఆన్‌లైన్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు వీలుగా సుమారు 40 గదులు ప్రత్యేక వసతులతో కేటాయించారు.

పల్నాడు యువతకు ఉద్యోగ భద్రతే లక్ష్యం : యరపతినేని

నాలుగున్నరేళ్లుగా గురజాలలో వేలాది మంది యువతీ యువకులు డిగ్రీలు, పీజీ పట్టభద్రులై వున్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదు. పల్నాడు వాసిగా ఇక్కడి యువతకు నేను చేతనైనంత వరకు ఉద్యోగ, ఉపాధి భద్రత కల్పించేందుకు కృషి చేస్తున్నా. నేను గురజాలలో నిర్వహించే మెగా జాబ్‌మేళాలో 2 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఫిబ్రవరిలో పిడుగురాళ్లలో మరో జాబ్‌మేళా నిర్వహించి మరికొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా వున్నా. అంతేకాకుండా గురజాల నియోజకవర్గంలో వున్న అనేక సిమెంట్ పరిశ్రమల్లో కూడా స్థానిక యువతకే ప్రాధాన్యం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చించి ఉద్యోగాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

జగన్‌కు ఓటమి భయం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు



నరసరావుపేట టౌన్, జనవరి 26: జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చిన జగన్ ఓటమి భయంలో ఉన్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నా వెంట్రుక కూడా పీకలేరు, నన్నే నమ్మండి, మిమ్మల్ని నమ్ముకున్నా అంటూ ఏటా ప్రజల్ని నమ్మించేందుకు ఊకదంపుడు ప్రకటనలు చేసి నేడు సంతోషంగా దిగిపోతానని జగన్‌రెడ్డి అనడం వెనుక పెద్దకారణం ఉందన్నారు. ఐదేళ్లలో ప్రజా వనరులను, ప్రజలను రూ.4 లక్షల కోట్లు దోచుకున్నారని, రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి నేడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రానివ్వకుండా తరిమి వేయడమే కాక, పెట్టుబడులు పెట్టే వారిని బెదిరించారని అన్నారు. ఒక్క చాన్స్ అని నమ్మి అధికారం ఇచ్చినందుకు ప్రజలంగా నష్టపోయి జగన్‌రెడ్డిని ఎప్పుడు గద్దె నుంచి ఇంటికి పంపుదామా అని ఎదురు చూస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్యలో రాష్ట్రం 2018లో 3వ స్థానంలో ఉండగా ప్రస్తుతం 19వ స్థానానికి పడిపోయిందని కేంద్రం విడుదల చేసిన ఫౌండేషనల్ లెర్నింగ్ నివేదిక ప్రకారం బహిర్గతమైందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలు, అరాచకాలు ప్రజలు ఎప్పుడో గుర్తించారని, వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి సరైన గుణపాఠం చెప్పాడం ఖాయమన్నారు.

లౌకిక, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

● ప్రజా, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రజా, కార్మిక, రైతు సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), జనవరి 26: రైతులకు, కార్మికులకు, పేద ప్రజలకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలకు వ్యతిరేకంగా... రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ప్రజా, కార్మిక, రైతుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా వామపక్ష, పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ బీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమై పాత బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం, పేరేచర్ల బస్టాండ్ మీదగా చుట్టుగుంట వరకు సాగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్లు, మోటార్ సైకిల్ వాహనాల ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వంనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. కేంద్రం ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని మండిపడ్డారు. మోదీ పాలనలో పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత 26% ఆత్మహత్యలు పెరిగాయని గుర్తుచేశారు. కార్మిక, కర్షకులు కలసి మోదీని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ అధ్యక్షతను జరిగిన ఈ కార్యక్రమంలో కేవీవీ ప్రసాదు, పాశం రామారావు, వెలుగూరి రాధాకృష్ణమూర్తి, కళ్లం రాజశేఖరరెడ్డి, దండా లక్ష్మీనారాయణ, కాలువ శ్రీధర రావు, పాటిబండ్ల కోటేశ్వర రావు, బైరగాని శ్రీనివాసరావు, ఈమని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124, 135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

అభివృద్ధిని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన : కలెక్టర్

బాపట్ల, జనవరి 26 : అభివృద్ధిని చాటిచెప్పేలా శకటాల ప్రదర్శన ఉందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గణతంత్ర వేడుకలలో భాగంగా పోలీసు పేరెడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో విద్యాశాఖ శకటానికి ప్రథమ బహుమతి, వ్యవసాయశాఖ ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, పౌరసరఫరాలశాఖ, పౌరసరఫరాల సంస్థ శకటానికి తృతీయ బహుమతి లభించాయి. డిఇవో పివిజె.రామారావు, డీఎస్‌వో విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మీ, వ్యవసాయశాఖ జెడి షేక్.అబ్దుల్ సత్తార్‌లను కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోన రఘుపతి, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు తదితరులు అభినందించారు.

ఆకట్టుకున్న స్టాల్స్ ప్రదర్శన

జిల్లాలో వివిధశాఖల ద్వారా అందిస్తున్న సేవలకు సంబంధించిన స్టాల్స్‌ను శుక్రవారం బాపట్ల పోలీసు పేరెడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. ఆయా ప్రదర్శనలను పరిశీలించిన కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జిల్లా అధికారులు వారిని అభినందించారు. ఆయా స్టాల్స్‌లోని ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, ఎస్పీ వకుల్ జిందాల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల జాతీయ నేతల వేషధారణ

గణతంత్ర వేడుకలలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని చిన్నారులు జాతీయనేతల వేషదారణలో ప్రదర్శన నిర్వహించారు. ఈప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. చిన్నారులను కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోన రఘుపతి, సీడీపీవో బి.శైలజ, డిఆర్‌వో పి.వెంకటరమణ, ఆర్డీవో గంధం రవీందర్‌లు అభినందించారు. నరసాయపాలెం బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ప్రథమ బహుమతి అందుకోగా అక్బర్‌పేట సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ద్వితీయ బహుమతి, ఎస్ఎమ్‌కళాశాల విద్యార్థుల ప్రదర్శన తృతీయ బహుమతి గెలుపొందాయి. ఈవిధంగా ఆకట్టుకునే ప్రదర్శన చేసిన విద్యార్థులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



జాతీయ నాయకుల వేషదారణలో ఉన్న చిన్నారులతో కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోన రఘుపతి తదితర అధికారులు

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి : కలెక్టర్

బాపట్ల, జనవరి 26 : అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ సరిహద్దులలో ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబాలను, పోలీసు కుటుంబాలను అధికారలతో కలిసి ఆయన సన్మానించారు. వీరజవాన్ జశ్వంత్‌రెడ్డి తల్లి దండ్రులను సన్మానించారు. జాతీయ గీత రూపకర్త పింగళి వెంకయ్య మునీ మనవడు సాయిపరుశురామ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీదర్, ఎమ్మెల్యే కోన రఘుపతి, అడిషనల్ ఎస్పీ పి.మహేష్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలందించిన అధికారులకు పురస్కారాలు



డీఈవో పీవీజే రామారావుకు ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల, జనవరి 26 : జిల్లాలోని వివిధశాఖలలో అత్యుత్తమ సేవలందించిన అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. బాపట్ల పోలీసు పేరెడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, ఏడీ జి.అర్చన, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జి.భరత్‌కుమార్, జిల్లా మైన్స్ అధికారి ఆర్.రాజేష్‌కుమార్, జిల్లా రవాణాశాఖాధికారి ఎ.చంద్రశేఖరరెడ్డి, డీసీవో కేవీ రామారావు, జిల్లా విద్యాశాఖాధికారి పివిజె.రామారావు, జిల్లా కోఆర్డినేటర్ సీహెచ్ రవికిషోర్, డిసిహెచ్‌వో డాక్టర్ ఎవి.శేషకుమార్, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఆఫీసర్ ఆర్‌వీ శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ డీఎం కె.కరుణశ్రీ, జిల్లా వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ప్రాజెక్ట్‌డైరెక్టర్ బివి.రమణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ కె.శివకృష్ణ, సర్వశిక్షాభియాన్ ఇ నాగజ్యోతి, సిపిడిసిఎల్ ఎస్ఇ బి.హరి ప్రసాదరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ జె.హరేరామకృష్ణ, ఆర్అండ్‌బి ఎస్ఇ వి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ సి.హెచ్.విద్యాసాగర్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ కె.పాల్‌కుమార్, జిల్లామైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రోషన్ జమీర్‌బాషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.ఉమాదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ, డిడబ్ల్యు ఆర్‌వో ఎస్.అబుధాలీమ్‌లకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. అదేవిదంగా వ్యవసాయశాఖలో ఎం.విజయనిర్మల, కె.ధనరాజు, వి.కిరణ్‌కుమార్, జి.మీరయ్య, సి.హెచ్ సుదర్శనరావు, జి.శ్రీనివాసరావు, నాయుడు వినయ్ దత్తులు, శాస్త్రవేత్తలు డాక్టర్ వి.సురేఖాదేవి, భనవత్తు హనుమంత్ నాయక్, ధరణికోట రవిప్రకాష్‌బాబు, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.కృష్ణ, డాక్టర్ ఎస్.సాంబశివరావు, ఎస్‌కె.బాబావలి, పశుసంవర్థకశాఖలో డాక్టర్ టి.శంకరరావు, డాక్టర్ టి.శివారెడ్డి, లీడ్‌బ్యాంక్ నుండి మనోజ్ బాపురావు, కె.అశోక్‌లు, పౌరసరఫరాలశాఖలో పి.నాగేశ్వరరావు, ఆర్.ప్రతీమా, సి.హెచ్.శ్రీలక్ష్మీ, పీరిగా రేఖ, గణపవరపు గీతారాణి, ఆరె అబ్రహం, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో బి.అశ్విని, కె వి.రామయ్య, విద్యాశాఖలో డి.ప్రసాదరావు, ఎస్‌కె.సాధిక్, కె.కళ్యాణ్‌కుమార్, జి.కృష్ణమోహన్, సి.హెచ్. శివరామప్రసాద్, జి.వేదవతి, ఎస్‌వి.రామేశ్వరరావు, జెడ్.బాబురావు, టి.పీటర్, ఎం.లక్ష్మీనారాయణ, టి.నిర్మల, విద్యుత్‌శాఖలో గువ్వల ఆంజనేయులు, యడవల్లి కళ్యాణ్‌కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ బివిఎమ్ కె.ప్రసాద్, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ బి.రమేష్ నాయక్, కె.నాగేశ్వరరావు, ఫైర్ సర్వీస్ నుండి డి.పండురెడ్డి, ఎం.వి.కోటేశ్వరరావు తదితరులను ఎంపిక చేసి సేవా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీదర్, అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిఆర్‌వో పి.వెంకటరమణ, ఎమ్మెల్యే కోన రఘుపతి, ఆర్డీవో గంధం రవీందర్ పాల్గొన్నారు.

● భట్టిప్రోలు, జనవరి 26 : మండల వ్యవసాయ అధికారి జి. మీరయ్య ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలెక్టర్ పి. రంజిత్‌భాషా చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదే విధంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వరిస్తున్న సైకం నాగరాజు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

● వేమూరు, జనవరి 26 : వేమూరు తహసీల్దార్ నాగరాజారావు ఉత్తమ తహసీల్దార్‌గా శుక్రవారం అవార్డు అందుకున్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా బాపట్లలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్‌బాషా చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీధర్, బాపట్ల ఆర్డీవో రవీంద్ర తదితరులు పాల్గొని నాగరాజారావును అభినందించారు. ఈ సందర్భంగా వేమూరు తహశీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది, వీఆర్వోలు, విఆర్ఏలు ప్రత్యేక అభినందనలు తెఎలిపారు.

● రేపల్లె, జనవరి 26:విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నగరం మండలం ల్యాండ్ సర్వేయర్‌గా ఎం.హర్షవర్ధన్‌కు బాపట్లలో జరిగిన వేడుకలలో కలెక్టర్ రంజిత్‌భాషా చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆయనను పలువురు అధికారులు సహచర సర్వేయర్లు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

కర్లపాలెం,జనవరి 26 : భారతదేశంలో యూనియన్ బ్యాంక్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నామని యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ ఎం.రవీంద్రబాబు అన్నారు. కర్లపాలెంలోని లంక కాల్వ సమీపంలో నిర్మాణం చేసిన భవనంలోకి శుక్రవారం యూనియన్ బ్యాంక్‌ను ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ ఛైర్మన్ మెండు మహేంద్రభాస్కరరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్ డి.శంకరరావు, బ్రాంచ్ మేనేజర్ శైలేష్ భగత్, సంగీత్, పలుశాఖల మేనేజర్లు, యూనియన్‌బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల కమిషనర్‌గా రామచంద్రారెడ్డి



కె.రామచంద్రారెడ్డి

బాపట్ల,జనవరి 26 : బాపట్ల మున్సిపల్ కమిషనర్‌గా కె.రామచంద్రారెడ్డిని నియమించారు. చీరాల కమిషనర్‌గా పనిచేస్తున్న ఆయనను ఎన్నికల నేపథ్యంలో బాపట్లకు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్‌ను బావుడా ఛైర్మన్‌గా బదిలీ అయ్యారు.

రూరల్ సీఐగా హజరత్‌బాబు

బాపట్ల,జనవరి 26 : బాపట్ల రూరల్ సీఐగా హజరత్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గూడూరు వన్‌టౌన్‌లో పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ వేణుగోపాల్‌రెడ్డి బదిలీపై గూడూరు రూరల్ స్టేషన్‌కు వెళ్లారు. ప్రస్తుతం ఇన్‌చార్జి ఎస్సైగా పనిచేస్తున్న సింగయ్యకు సీఐగా పదోన్నతి కల్పించి ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేస్తున్నట్లు సమాచారం.

ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తి కలిగి జీవించాలి

● నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జనవరి 26 : బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి అక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగి జీవించాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పల్లం సరోజనీ, కూచిపూడి ఝాన్సీ రాణి, ఫరీద్‌మస్తాన్, మందపాటి ఆంద్రేయ, శేఖర్, వెంకట్రావు, పల్లం జీవన్, షేక్.నజ్మా, కూచిపూడి శ్యామ్ సుందర్, తోట నారాయణరావు, షాకా, భీమా లీలా కృష్ణ, కిషోర్ పాల్గొన్నారు.

● స్వాతంత్ర్యసమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నట్లు ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. వైసీపీ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి రైల్వేస్టేషన్‌ప్రాంగణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీశ్రేణులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి, నాయకులు షేక్.సయ్యాద్ పీర్, ఇనపగేళ్ళ రంగారావు, జోగి రాజా, వడ్డిముక్కల డేవిడ్, ఎంపీపీ చినపోతుల హరిబాబు, మందపాటి పరమానందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న జేసీ శ్రీధర్

● ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు ప్రజలందరికి చేరువయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌పై జాతీయ జెండాను ఆవిష్కరించి అక్కడ జరిగిన సమావేశంలో ఉద్యోగులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో డిఆర్‌వో పి.వెంకటరమణ, కలెక్టరేట్ ఏవో కె.గోపికృష్ణ, పౌరసరఫరాలశాఖ జిల్లా అధికారి విలియమ్స్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మీ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

● జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుసిబ్బంది, అధికారులకు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు రాజ్యాంగ స్ఫూర్తితో నడుచుకుంటూ మెరుగైన సమాజాన్ని నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డీఎస్పీ టి.వెంకటేశులు, చీరాల డీఎస్పీ పి.ప్రసాదరావు, ఏఆర్‌డీఎస్పీ ప్రేమ్‌కుమార్, డీఎస్‌బి ఇన్‌స్పెక్టర్ వి.సూర్య నారాయణ, వెల్ఫేర్‌ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, హోమ్‌గార్డ్ ఆర్ఐ ఎల్.గోపినాథ్, డిపివో అధికారులు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆరవ అదనపు జిల్లా కోర్టు జడ్జి కేపీ బాలాజి

● జిల్లా కోర్టు ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, ఆరవ అదనపు జిల్లా కోర్టు జడ్జి కెపి.బాలాజి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన జడ్జి బాలాజి మాట్లాడుతూ ఆనాటి మహనీయుల త్యాగఫలితంగా వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.పవన్‌కమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గడ్డ రేణుక లత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ, న్యాయవాదులు, కోర్టు సిబ్బందిపాల్గొన్నారు.

● బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో విజయలక్ష్మీపురంలో సంఘ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యనిపుణులు మెండు అవంతి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, కోశాధికారి పువ్వాడ యలమంద తదితరులు పాల్గొన్నారు.

● మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగు ప్రాజెక్ట్ పరిధిలోని 526 స్వయం సహాయక సంఘాలకు 1.05 కోట్ల రూపాయల రుణాలను మెగా చెక్ ద్వారా కలెక్టర్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్, ఎస్పీ వకుల్ జిందాల్, డిఆర్‌డిఏ పీడీ కృష్ణ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ జెండాకు గౌరవవందనం చేస్తున్న ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు

● బాపట్ల వ్యవసాయ కళాశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ టివి.శ్రీధర్, డాక్టర్ జి.వినయ్‌కుమార్, డాక్టర్ డి.రమేష్, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్‌డీన్ డాక్టర్ డిడి స్మిత్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్‌గణేష్‌బాబు, డాక్టర్ కెవి.ఎస్.రామిరెడ్డి, డాక్టర్ ఎం.మాధవ, డాక్టర్ బి.శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ బి.రాజ్‌కిరణ్, డాక్టర్ జి.వీరప్రసాద్, బి.విజయ్‌కుమార్, రత్నరాజు, కృపావతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ వై.రాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్.ఏడుకొండలు, డాక్టర్ వై.ఫణేంద్రకుమార్, డాక్టర్ వై.శ్రీనివాస్, దశరథ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొచ్చెర వినయ్ రాజు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అంబేద్కర్ దంపతుల విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమానికి సీనియర్ నాయకులు గడ్డం ఏలియా ముఖ్యఅతిథిగా పాల్గొని జాతినేతలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు గుదే రాజారావు తదితరులు పాల్గొన్నారు.

● బాపట్ల టౌన్, జనవరి 26 : బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, బాపట్ల ఫార్మసీ, పాలిటెక్నిక్ ,ఆర్ట్స్ అండ్‌సైన్స్, బాపట్ల పబ్లిక్‌స్కూల్, బాపట్ల మహిళా ఇంజనీరింగ్ పలు కళాశాలలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మరెన్నో త్యాగాలు చేసిన మహనీయులను ఈ సందర్భంగా మనమంతా స్మరించుకోవాలని తెలిపారు. గత ఏడాది రిపబ్లిక్‌డే వేడుకలలో న్యూఢిల్లీలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సిసి విభాగానికి చెందిన విద్యార్థి సాయికుమార్ అత్యంత ప్రతిభను కనబరచటంతో రూ.5 వేల చెక్కును ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు అందజేసి అభినందించారు. ఎన్‌సిసి విద్యార్థులు కవాతు నిర్వహించగా పలు కళాశాలల్లో పాలకవర్గ సభ్యులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు దొప్పలపూడి రామ్మోహనరావు, గెల్లి దిలీప్‌కుమార్, జాయింట్ సెక్రటరి, కరస్పాండెంట్ కొమ్మినేని హరిపద్మప్రసాద్, ట్రెజరర్ తాళ్ళూరి రామకృష్ణ, పలుకళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ షేక్ నజీర్, పి.ఆంజనేయులు, శ్రీనివాస్, డాక్టర్ టి.ఇజికె.మూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, జనవరి 26 : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో భవనం మారుతిశేషమాంబ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దాచూరి కవిత, విద్యుత్‌శాఖాకార్యాలయంలో విద్యుత్ శాఖాధికారి ఏఈ కె.చంద్రశేఖరరావు, మండలవిద్యాశాఖాకార్యాలయంలో విద్యాశాఖాధికారులు ఉయ్యూరి వెంకటేశ్వరరావు, కె.రాజారత్నం, చందోలు పోలీసుస్టేషన్‌లో ఎస్సై శ్రీధర్ల రాజశేఖర్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ఆశాఖాధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో పిట్టలవానిపాలెం మండల టీడీపీ అధ్యక్షులు ఎండి అఫ్జల్ ఆధ్వర్యంలో టీడీపీనాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.

● కర్లపాలెం, జనవరి 26 : కర్లపాలెం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్, పంచాయతీ కార్యాలయాలతోపాటు హైవెండ్ హైస్కూల్‌లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా జరిపారు. హైవెండ్ హైస్కూల్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయిమహేంద్రబాబు, నందనవనం శ్రీనివాసరావులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేశవ నారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ, విద్యుత్ కార్యాలయంలో కుమార్, పంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామపంచాయతీల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● భట్టిప్రోలు, జనవరి 26 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీ వో కార్యాలయంలో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. స్థానిక టీఎంరావ్ హైస్కూలులో తహసీల్దార్ వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ హైస్కూలులో 22 ఆంధ్ర బెటాలియన్ తెనాలి కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ జె.మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్‌లు నిర్వహించిన పెరేడ్‌లో పాల్గొన్నారు. వాసవీక్లబ్, ఆర్యవైశ్య మహిళా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రథం సెంటర్‌లో గల మహాత్మాగాంధి, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. స్థానిక బీఆర్ స్కూలులో జాతీయ పతాక రంగులతో గౌను ధరించిన చిన్నారి జెండా వందనం చేస్తున్న తీరు ఆహూతులను ఆకర్షించింది.

● కొల్లూరు, జనవరి 26 : స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మల్లికార్జున, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాజ్యలక్ష్మి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

● చుండూరు, జనవరి 26 : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ బి.కనకదుర్గ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఆనాడు పెద్దలు సాగించిన పోరాట పటిమను ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

● వేమూరు, జనవరి 26 : గణతంత్ర వేడుకలను మండల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వేమూరు మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ గాజుల హేమలత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజారావు, వేమూరు పోలీస్ స్టేషన్లో సీఐ రామకృష్ణ, జాతీయ పతాకాలను ఎగురవేశారు. అదే విధంగా మండలంలోని గ్రామ పంచాయితీలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

● రేపల్లె, జనవరి 26: ప్రజలందరూ ఐక్యతతో ఉండి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని జాతి సమైక్యతను కాపాడుకోవాలని, జాతీయవాదాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో గణతంత్ర వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ జగదీష్‌కుమార్, అడిషనల్ జూనియర్‌సివిల్ జడ్జి రూపశ్రీ, బార్‌అసోసియేషన్ అధ్యక్షులు కేసన గోపాలరావు, న్యాయవాదులు కేసన రామస్వామి, మెండు సుబ్బారావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక ఆర్‌ఓ కార్యాలయంలో ఆర్‌ఓ జాన్‌పీటర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు అనగాని శివప్రసాద్ మువ్వన్నెల జెండాను ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, టీడీపీ నాయకులు జీవీ నాగేశ్వరరావు, దేవగిరి రవిశంకర్, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, కసుకుర్తి రాజు, పంతాని సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ ఛైర్మన్ తూనుగుంట్ల కాశీవిశ్వనాథ గుప్త, జి.ప్రశాంత్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వలంటీర్లు, మెప్మా, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.మల్లికార్జున్‌రావు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆర్ఐలు, సర్వేయర్, విఆర్‌ఓలు, విఆర్ఏలు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు శివప్రసాద్

మండలంలో ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమం

పిట్టలవానిపాలెం, జనవరి 26 : మండల పరిధిలోని పోతన కట్టవారిపాలెం, పుచ్చుకుర్తి గ్రామ పంచాయతీలో శుక్రవారం బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి పార్టీ విధివిధానాలు గురించి ప్రజలకు తెలియజేశారు. మహిళలకు చీర, సంచి, పార్టీ విధివిధానాలు గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకటపతిరాజు, కనుమూరి సాంబమూర్తిరాజు, ఖాజీపాలెం మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవి కృష్ణమూర్తిరాజు, యువనాయకులు కొత్తపల్లి పృధ్వీరాజు, దండుశ్రీనివాసరాజు, వెంకటేశ్వరరాజు, పిట్టలవానిపాలెం మండల టీడీపీమాజీ అధ్యక్షులు గోకరాజు శ్రీధర్‌వర్మ, గూడారి వెంకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాపట్ల టీడీపీ కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలను నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నరేంద్రవర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



మహిళలకు, చీర సంచి, కరపత్రాన్ని అందజేస్తున్న నరేంద్రవర్మ, నాయకులు

అంబేద్కర్ విగ్రహ సాధన ఐద్వా పోరాట ఫలితమే

భట్టిప్రోలు, జనవరి 26 : విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ఐద్వా సంఘం పోరాట ఫలితమేనని ఐద్వా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజా సుందర్‌బాబు అన్నారు. స్థానిక ఎంవీజీఆర్‌జీఆర్ డిగ్రీ కళాశాలలో దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాజాసుందర్‌బాబుకు ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బహుజన ఐక్యవేదిక కన్వీనర్ జడ రవీంద్రబాబు, న్యాయవాది దోవా రమేష్ రాంజీ, మాతంగి రత్నకుమార్, మోషే, నీలా నాగరాజు, మాణిక్యారావు, ఆయా దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో పోరాడితేనే విజయాలు సాధ్యం : రమాదేవి



సమావేశంలో మాట్లాడుతున్న డి.రమాదేవి

కొల్లూరు, జనవరి 26 : డిమాండ్ల సాధనకు ఐకమత్యంతో పోరాడితేనే విజయాలు సాధ్యమవుతాయని మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి సూచించారు. శుక్రవారం కొల్లూరులోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీల విజయోత్సవ సభకు ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, అంగన్‌వాడీ కార్యకర్తలు 42 రోజులు పాటు అనేక నిర్బంధాలు ఎదుర్కొని ప్రభుత్వంపై పోరాడి తమ డిమాండ్లు సాధించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.కృష్ణమోహన్, బి.అగస్టీన్, సుబ్బారావు, మాజీ ఎంపీపీ కృపానందం, సెక్టార్ లీడర్లు కాశీం, బాల, వనజ, భాగ్యం, సౌభాగ్యలక్ష్మి, నళిని, చందన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● చుండూరు, జనవరి 26 : రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాలను లెక్క చేయకుండా కోర్కెల సాధన కోసం అంగన్‌వాడీలు సాగించిన పోరాట పటిమ అభినందనీయమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. చుండూరులో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీలనుద్దేశించి మాట్లాడుతూ అంగన్‌వాడీలు సాగించిన ఈ పోరాటం అనేక సంఘాలకు స్ఫూర్తినిస్తుందని ఆమె తెలిపారు. మండల స్థాయిలో అంగన్‌వాడీలకు నాయకత్వం వహించిన నాయకులకు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.కృష్ణమోహన్, బి.అగస్టీన్, నాగేంద్రమ్మ, సావిత్రి, మండల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణం

భట్టిప్రోలు, జనవరి 26 : అద్దేపల్లి రామనామ క్షేత్రంలో జరుగుతున్న రామకోటి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రామనామ క్షేత్ర ప్రాంగణంలో శ్రీ సీతారామ కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. కమిటి అధ్యక్షుడు కొన్నిపాటి భాస్కరరావు పర్యవేక్షణ గావిస్తున్నారు. శ్రీ నటరాజ నృత్య కళానికేతన్ తెనాలి గురువు నిర్మల రమేష్ బృందం ప్రదర్శించిన భరతనాట్యం ఆకట్టుకున్నది.

చినపరిమిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

చుండూరు, జనవరి 26 : రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా తోడ్పాటునందిస్తుందని టుబాకో బోర్డు మాజీ ఛైర్మన్ యడ్లపాటి రఘునాధబాబు తెలిపారు. శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా చినపరిమిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 17రకాలైన పథకాలతో రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు యడ్లపాటి స్వరూపరాణి, మందా జనార్ధన్, సర్పంచ్ మేరుగ సుభాషిణి, ఎంపిటిసి అవుతు శివపార్వతి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యడ్లపాటి రఘునాధబాబు

చుండూరు మృతవీరుల స్థూప నిర్మాణం

చుండూరు, జనవరి 26 : చుండూరు దళిత మృతవీరుల జ్ఞాపకార్థం 33 అడుగుల స్థూపం నిర్మాణం చేపట్టినట్లు చుండూరు దళిత బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు జాలాది మోజస్ తెలిపారు. శుక్రవారం రక్తక్షేత్రం వద్ద స్థూప నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రుద్రపాటి బుచ్చిబాబు, బేతాళ ప్రసాద్, మదిర నాగేశ్వరరావు, డాక్టర్ పిల్లి వాసు, ముత్తయ్య, గుంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవికి పద్మవిభూషణ్ హర్షణీయం

వేమూరు, జనవరి 26 : తెలుగుచిత్ర పరిశ్రమ దిగ్గజం మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించడం హర్షనీయమని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. శుక్రవారం వేమూరులో విలేఖర్లతో సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సినిమాల ద్వారా కాకుండా ట్రస్టులు ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్న చిరంజీవికి పద్మవిభూషణ్ ఆయన కీర్తి కిరీటం లాంటిది అన్నారు. అదే విధంగా తెలుగు నాటక కళాకారులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో అవకాశాలు దక్కడం శుభ పరిణామం అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సోమరౌతు బ్రహ్మం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జెండా పండుగకు ఎమ్మెల్యే అనగాని ఆర్థిక సాయం

రేపల్లె, జనవరి 26 : మండలంలోని వెనిగళ్ళవారిపాలెం జెండా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అందించిన రూ.20వేలు ఆర్థిక సాయాన్ని మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య శుక్రవారం గ్రామపెద్దలకు అందజేశారు. వుయ్యూరు భీమేశ్వరకుమార్, వెనిగళ్ళ నరేంద్ర, వి.భాస్కరరావు, చిక్కాల రవీంద్రప్రసాద్, సాల్మన్, యోహాన్, మరియదాసు, కోటేశ్వరరావు, దిలీప్ పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


అద్దంకి తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ సుబ్బారెడ్డి, తదితరులు

చీరాల, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బలరాం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు అంకితభావంతో కూడిన సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని చెప్పారు. ముందుగా అధికారులు జెండా ఎగురవేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే బలరాం, ఆర్డీఓ సరోజిని అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకరరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చీరాల శ్రీగౌతమి విద్యాసంస్థల్లో జాతీయజెండాను ఎగురవేశారు.


చీరాల సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రతినిధులు


కొరిశపాడులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ సుశీల


చీరాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి సుధ


చీరాల: కలెక్టర్ రంజిత్ బాషాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరాం

అద్దంకిలో.. అద్దంకి, జనవరి 26: గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అద్దంకిలోని కోర్టు భవనాల సముదాయంలో న్యాయాధికారులు బాబునాయక్, బుజ్జప్ప లు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుబ్బారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించగా, చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పర్చూరులో.. పర్చూరు, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను పర్చూరులో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. కోర్టు భవనాల సముదాయంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి శాంతి జాతీయ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా నరేంద్రకుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు. తహసీల్దార్ సంధ్యశ్రీ, ఎంపీపీ మేకా ఆనందకుమారి, ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, ఎస్సై రవి శంకర్‌రెడ్డి, ఎంఈవో వెంకట్రామయ్య ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. శారదా హైస్కూల్, శాతవాహనా హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్, ఎస్‌ఎఫ్‌ఎస్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు వేడుకగా జరిగాయి.

బల్లికురవలో.. బల్లికురవ, జనవరి 26: మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల్లో జెండా వందనం చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఏడుకొండలు తదిత రులు పాల్గొన్నారు.

పంగులూరులో.. పంగులూరు, జనవరి 26: మండలంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ పద్మావతి, సూపరింటెండెంట్ తానికొండ రమేష్, హెచ్‌ఎం రమాదేవి ఆయా కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీల వద్ద కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాయిణి ప్రమీల, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో.. చినగంజాం, జనవ రి 26: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. తహసీల్దార్ పి.పార్వతి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎస్.వేణుగోపాలకృష్ణమూర్తి, బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రేపాక మంగతయారు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి


పర్చూరు కోర్టు భవనాల సముదాయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి శాంతి

మందిరం ఆవరణలో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. వాసవి వనితా క్లబ్ సభ్యులు స్థానిక వాల్మీకిసేవా సంఘంలోని వృద్ధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో హెచ్‌ఎంలు, పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఇంకొల్లులో.. ఇంకొల్లు, జనవరి 26: స్థానిక మండల కార్యాలయాల ఆవరణలో ఎంపీపీ బండారు అనూష, రోటరీగంగ భవనం వద్ద డాక్టర్ రాజగోపాల్‌రావు, పోలీసుస్టేషన్‌లో ఎస్సై నయాబ్ రసూల్, బాలికోన్నతపాఠశాలలో హెచ్‌ఎం ఉదయకుమారి జాతీయ జండాను ఎగురవేశారు. రోటరీగంగ వద్ద కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరి కమలేశ్వరరావు, జెట్టి స్వామి, సోమేపల్లి రామ్మోహనరావు, మద్దినేని, పి.రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో.. సంతమాగులూరు, జనవరి 26: మండలంలోని గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ ఎనుబర్ల యలమంద, ఎంపీడీవో ఎం. కోటేశ్వరరావు, ఎస్ఐ శివకుమార్, సీడీపీవో సుధ, ఏఈ దీపక్, ఎంఈవో వేమవరపు కోటేశ్వరరావు ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మేదరమెట్లలో.. మేదరమెట్ల, జనవరి 26: గణత్రంత దినోత్సవ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జండాను ఆవిష్కరించారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సురేష్‌బాబు, జడ్పీటీసీ తుఖ్యారి వెంకటరమణ, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి సమక్షంలో జాతీయజండా ఆవిష్కంచి జండా వందనం గావించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.సుశీల జాతీయ జండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు ఎంఈవో ఎల్.పున్నయ్య, మండల సర్వేయర్ మహేష్ బాబు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

చీరాలటౌన్: చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి సుధ జెండా ఆవిష్కరించారు. ప్రతిఒక్కరూ దేశ ఔన్నత్యాన్ని చాటాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి రెహానా, రెండవ తరగతి మేజిస్ట్రేట్ నరహరి శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌బాబు, న్యాయవాదులు సాయిబాబు, రవికుమార్‌రెడ్డి, హేమంత్‌కుమార్, పుల్లయ్య, సత్యన్నారాయణ, మస్తాన్‌రావు, ప్రసాద్, శారద, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ తేనేటి విందు

చీరాల, జనవరి 26: స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా తేనేటి విందు ఏర్పాటుచేశారు. విందుకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు పర స్పరం ఆహ్లాదకర వాతావరణంలో ఆప్యాయంగా పలకరించుకున్నారు.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను పరస్పరం తెలుపుకున్నారు. విందుకు హాజరైన వారిలో ఎమ్మెల్యేలు కరణం బలరామకృష్ణమూర్తి, కోన రఘుపతి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ చామకూరి శ్రీధర్, వైసీపీ వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాములు కుటుంబసభ్యులను పరామర్శించిన దగ్గుబాటి దంపతులు


సందిరెడ్డి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దగ్గుబాటి దంపతులు

అద్దంకి, జనవరి 26: ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల కోసం రాజకీయ పార్టీలు వెతుకులాటడం ప్రారంభించటం శుభపరిణామమని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. అద్దంకి పట్టణంలో ని కాకాని పాలెంకు చెందిన సందిరెడ్డి శ్రీరాములు ఇటీవల మృతి చెందగా కు టుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈసందర్భంగా వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నికలలో పోటీచేసేందుకు అభ్యర్థులు పోటీ పడేవారని చెప్పారు. ప్రస్తుతం పెరిగిన ఎన్నికల ఖర్చులతో ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సోషల్ మీడియా ప్రభావం పెరగటం సామాజిక విప్లవానికి నాంది అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడేందుకు పురందేశ్వరి ఆసక్తి చూపలేదు.

రేపు పంగులూరులో ఎడ్ల పోటీలు

పంగులూరు, జనవరి 26: పంగులూరులో ఈనెల 28న రాష్ట్రస్థాయి పోలురాదా ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనిమిరెడ్డి స్థానిక నేతలతో కలసి విడుదల చేశారు. వివరాలకు 9010991926, 6303285578 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

కారు బోల్తా.. నలుగురికి స్వల్పగాయాలు

అద్దంకి, జనవరి 26: మండలంలోని చక్రాయపాలెం సమీపంలో కారు బోల్తాపడి నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. నిజామాబాద్‌కు చెందిన నలుగురు వ్యక్తులు నెల్లూరులోని దర్గా వద్దకు వెళుతున్నారు. ఈక్రమంలో నామ్ రోడ్డులో శాంతినగర్, చక్రాయపాలెం మధ్యలో శుక్రవారం సాయంత్రం కారు అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లో బోల్తా పడింది. స్వల్పంగా గాయపడ్డ కేపీ నాయుడు, షేక్ అమీర్, ఇక్రాముద్దీన్, కలీన్‌ను 108 వాహనంలో అద్దంకి ప్రభు త్వ వైద్యశాలకు తరలించారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు గిరిజారెడ్డి ఎంపిక

చినగంజాం, జనవరి 26: కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మూలగానివారిపాలెంకు చెందిన కుంచాల గిరిజారెడ్డి జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు తైక్వాండో కోచ్ వాటుపల్లి సుబ్రహ్మణ్యం తెలిసారు. నంద్యాలలోని పద్మావతి ఇండోర్ స్టేడియంలో ఈనెల 21, 22 తేదీలలో జరిగిన జూనియర్ విభాగంలో అండర్-55 కేజీల కేటగిరిలో గిరిజారెడ్డి రజిత పతకం సాధించినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. జూనియర్ విభాగంలో ప్రతిభ చూపి రజిత పతకం సాధించిన గిరిజారెడ్డిని ఫిబ్రవరి 8,9,10 తేదిలలో పాండిచ్చేరిలో జరిగే జాతీయ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కొత్తపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన అభినందన సభలో సర్పంచ్ ఆసోది బ్రహ్మారెడ్డి, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎస్‌కే అబ్దుల్ సలాం, శిక్షకులు వి.సుబ్రహ్మణ్యం, సీహెచ్ మణికంఠ, గ్రామ కార్యదర్శి బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి, బిల్ కలెక్టర్ కోకి రమేష్, గ్రామ పెద్దలు గిరిజారెడ్డిని అభినందించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



పంగులూరు: ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీవో రామాంజనేయులు, రేణంగివరం ఎస్ఐ తిరుపతిరావు

పంగులూరు, జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పంగులూరు ఎంపీడీవో బి.రామాంజనేయులు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలకు గుర్తుగా ఎంపీడీవో రామాంజనేయులు, కొప్పెరపాడు పంచాయతీ కార్యదర్శి ఎస్వీ మాధవిలకు కలెక్టర్ రంజిత్ బాషా శుక్రవరం బాపట్లలో జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రశంసాపత్రం అందజేశారు.

పంగులూరు మండలం రేణంగివరం ఎస్ఐ తిరుపతిరావు పురస్కారం లభించింది. విధి నిర్వహణలో అందించిన సేవలను గుర్తించి ఉత్తమ ఎస్ఐగా ఎంపికచేశారు. శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు.

చినగంజాం: మండలంలోని చినగంజాం, సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎస్.విజయభాస్కరరావు, కోట్ల కీర్తిసరోజ్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రిపబ్లిక్‌డే సందర్భంగా బాపట్లలోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకుగాను డాక్టర్ విజయభాస్కరరావు, కీర్తిసరోజ్‌లకు కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రశంసా పత్రాలను అందజేశారు. 104 డీఈవో పొదిలి రాఘవకు కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్యాధికారులు, రాఘవకు సంతరావూరు, చినగంజాం పీహెచ్‌సీ డాక్టర్లు పి.సాయిశ్రీ చరణ్, బి.నాగేంద్ర, సీహెచ్‌వో ఝాన్సీరాణి, హెచ్‌ఎస్ ఎస్.బేబి, సూపర్‌వైజర్లు చిరంజీవి, ఉల్దారాణి, పీహెచ్‌సీల వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

బల్లికురవ: గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బల్లికురవ తహసీల్దార్ కె.రవిబాబును కలెక్టర్ ఉత్తమ అధికారిగా ఎంపికచేసి ప్రశంసాపత్రాలతో సత్కరించారు. శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర వేడుకలలో తహసీల్దార్ రవిబాబుకు డీఆర్వో వెంకటరమణ ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు. కొప్పెరపాడు గ్రామ రెవెన్యూ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావును ఉత్తమ వీఆర్వోగా ఎంపికచేసి చీరాల ఆర్డీవో సరోజని, ఎమ్మెల్యే బలరాం అయనను సత్కరించారు.

మేదరమెట్ల: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొరిశపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ బాబుకు కలెక్టర్ పి.రంజిత్‌బాషా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శుక్రవారం బాపట్లలో నిర్వహించిన వే


మేదరమెట్ల: ఉత్తమసేవా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంపీడీవో సురేష్‌బాబు

డుకల్లో కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్, జాయింట్ కలెక్టర్ శ్రీధర్, అడిషనల్ ఎస్పీ మహేష్ తదితర అధికారుల సమక్షంలో సురేష్‌బాబు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. డీఆర్‌డీఏ పీడీ చొప్పర కృష్ణ చేతుల మీదుగా ఏపీఎం అనూరాధ, సీసీ సాంబయ్య, అనమనమూరు వీవోఏ ధర్మవరపు రత్నకుమారి ఉత్తమసేవా పురస్కార పత్రాలను అందుకున్నారు. చీరాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆర్డీవో సరోజినీ చేతులమీదుగా ఆర్ఐ రవి కాంత్ ఉత్తమసేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

అద్దంకి: పన్నుల వసూలులో అద్దంకి మున్సిపాలిటీ జిల్లా స్థాయిలో ప్రథమస్థానం, రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈనేపథ్యంలో శుక్రవారం బాపట్లలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ రంజిత్‌బాషా, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధుల ద్వారా మేనేజర్ శ్రీదేవి ప్రశంసాపత్రం అందుకున్నారు.


అద్దంకి: ప్రశంసాపత్రం అందుకుంటున్న మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి

ఈసందర్భంగా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ గ్రంథపాలకునిగా మోహనలక్ష్మీనరసింహాచార్యులు

చినగంజాం, జనవరి 26: స్థానిక శాఖా గ్రంథాలయం గ్రంథపాలకులు ఎ.మోహనలక్ష్మీనరసంహాచార్యులు ఉత్తమ గ్రంథపాలకులుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఒంగోలు పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ నరసింహాచార్యులకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మోహనలక్ష్మీనరసంహాచార్యులకు గ్రంథాలయ జిల్లా చైర్‌పర్సన్ రాచగోర్ల వెంకటసుశీల, కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అభినందనలు తెలిపారు.


షర్మిలతో కరచాలనం చేస్తున్న అభిమానులు

ఇసుకదర్శి వద్ద ఆగిన వైఎస్ షర్మిల

కరచాలనం చేసిన అభిమానులు

మార్టూరు , జనవరి 26: పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం రాత్రి సుమారు 9గంటల సమయంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై మార్టూరు మండల పరిధిలో ఇసుకదర్శి ఫ్లైఓవర్ దిగిన తరువాత గుంటూరు వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తూ కొద్దిసేపు ఆగారు. ఆమె కారులో కూర్చొని ఉండడం, కారు అద్దాలు కిందకు దించకపోవడంతో కారులో ఉన్న వ్యక్తులు ఎవరో అర్థంకాక స్థానికులు తికమక పడ్డారు.

ఆమె కారు ఆగిన సమీపంలో రోడ్డు పక్కన రెండు టీ స్టైప్‌లు ఉండడంతో అక్కడ ఉన్న ప్రజానీకం ఆసక్తిగా వారి కాన్వాయన్‌ను పరిశీలించారు. అనంతరం కొద్దిసేపు తరువాత కారు అద్దం కిందకు దించిన షర్మిలను గమనించిన స్థానికులు ఆనందంతో ఆమెకు షేకండ్ ఇచ్చి ఫొటోలు దిగారు. ఆమె కారులో కూర్చున ప్పటికి కారు పక్కనే నిలబడి ఫొటోలు దిగారు. విషయం తెలియగానే మండలంలోని ఇసుకదర్శి గ్రామానికి చెందిన పలువురు యువకులు వచ్చి ఆమె కారు వద్ద ఫొటోలు దిగారు. అనంతరం ఆమె కారులో ఒంగోలు వెళ్లిపోయారు.

అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్

అద్దంకి, జనవరి 26: అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా అబ్దుల్ రషీద్‌ను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న బి.శ్రీనివాసులును రామచంద్రాపురం కమిషనర్‌గా బదిలీ చేశారు. అద్దంకి కమిషనర్‌గా నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ రషీద్‌ను నియమించారు.

ఘనంగా ఏలూరి జన్మదిన వేడుకలు




మార్టూరు టీడీపీ కార్యాలయంలో రక్తదానం చేస్తున్న యువకులతో పార్టీ నాయకులు, మార్టూరులో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే ఏలూరి సోదరి సుబ్బాయమ్మ, నేతలు, పూసూరులో కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు


పర్చూరు: నూతలపాడు వృద్ధాశ్రమంలో కేక్ కట్‌చేస్తున్న వృద్ధులు

పర్చూరు, జనవరి 26: మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామగ్రామాన తెలుగు తమ్ముళ్ళు కేక్ కట్‌చేసి ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆల యాలు, మసీదులు, ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పర్చూరులోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడూరి శేషబ్రహ్మచారి, మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, దూళిపల్లి వెంకటస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మానం హరిబాబు, మక్కెన శేఖర్‌బాబు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి ఏలూరికి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో భారీఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో కొల్లా శ్రీనివాసరావు(ఫ్యాక్టరీ), పోట్రు శోభన్, కొల్లా శివరాం ప్రసాద్, కొండ్రగుంటి శివ నాగేశ్వరరావు, ఎంపీటీసీ కాపు రవిచంద్ర, కొరిటాల సురేష్, మామిడిపాక హరిప్రసాద్, పఠాన్ సమీర్, తులసి శ్రీనివాసరావు, కంచేటి శ్రీహరి, శ్రీరాం వెంకటసుబ్బారావు, పోపూరి శ్రీనివాసరావు, లక్కిపోగు సుమన్, షేక్ బాబు, దండా శ్రీనివాసరావు, చెరుకూరి చింపయ్య, సాంబశివరావు, మేక నాగరాజు, దాశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, విభిన్న ప్రతిభావంతులు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్‌కట్‌చేసి అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో కొత్తూరి సు నీత, వేణుబాబు, వాసు, రవి తదితరులు పాల్గొన్నారు. నూతలపాడు వృద్ధాశ్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఏలూరి జన్మదిన వేడుకల సందర్భంగా వృద్ధులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో విన్నకోట సతీష్, షేక్ భాజీమా, కంచేటి శ్రీహరి, విన్నకోట అచ్చయ్య, లలాంద, విన్నకోట అజేయ్, గ్రంధి రాజశేఖర్, గరిపిశెట్టి రాజేష్, తెలగ నేని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో.. ఇంకొల్లు, జనవరి 26: స్థానిక మండల పార్టీ కార్యాలయం వద్ద పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన కేకును కట్ చేశారు. కార్యక్రమంలో వలేరు మార్కు, నాగయ్య, కొల్లూరి రాంబాబు, పంగులూరి హను మయ్య, షేక్ రఫీ, రాజశేఖర్, కొల్లూరి గౌతమ్, బోడా వుల శివయ్య, గుంజి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

కారంచేడులో.. పర్చూరు, జనవరి 26: కారంచేడు మండలంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో భారీ ఎత్తున కేకులను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కారంచేడు గ్రామ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి ఏలూరిపై అభిమానం చాటుకున్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో డి.చౌదరి, చాగంటి లక్ష్మీనారాయణ, జాగర్ల మూడి ప్లహ్లాదు, యార్లగడ్డ రత్తయ్య చౌదరి, మంద పాటి సుబ్బారాయుడు, హస్సేన్ సాహెబ్, పోతిని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


కారంచేడులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న టీడీపీ శ్రేణులు

మార్టూరులో.. మార్టూరు, జనవరి 26: ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు 47వ జన్మదిన వేడుకలను శుక్రవారం మార్టూరు, యద్దనపూడి మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఇసుకదర్శిలోని క్యాంప్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శిబిరంలో వైద్యులు 480 మందికి పరీక్షలు నిర్వహించగా, 290 మందిని ఆపరేషన్లకు రిఫర్ చేశారు.

మారురుట్లోని పార్టీ కార్యాలయం వద్ద యువకులు రక్తదానం చేశారు. తదనంతరం నాయకులు కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై భారీగా ర్యాలీగా గన్నవరం రోడ్డు గుండా బొడ్డురాయి సెంటర్‌కు చేరి అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తూర్పు బజారున వినాయకుడి గుడి వద్దకు చేరి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకోగా, ఎమ్మెల్యే ఏలూరి సోదరి సుబ్బాయమ్మ కేక్ కట్ చేశారు. అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


చినగంజాం: కేకు కట్ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు వీరయ్య

కార్యక్రమంలో నేతలు తాటి నాగేశ్వరరావు, కామినేని జనార్దన్, షేక్ రజాక్, మిన్నెకంటి రవికుమార్, తేలప్రోలు సాంబశివరావు, శానంపూడి చిరంజీవి, తొట్టెంపూడి భుజంగరావు, కమ్మ శివనాగేశ్వరరావు, రావినేని శ్రీనివాసులు, శివరాత్రి శ్రీను, కామేపల్లి హరిబాబు, గొట్టిపాటి వెంకట్రావు, జాష్టి సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.


పర్చూరులోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

డేగరమూడి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గ్రామ పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి ఎనివాసరావు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. శుక్రవారం రాత్రి వలపర్ల సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కంభంపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. యద్దనపూడి మండలం పూనురు గ్రామంలో శుక్రవారం రాత్రి 25 కేజీల భారీ కేక్‌ను నాయకులు కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బోయపాటి సాంబశివరావు, బత్తుల కృష్ణవేణి, బత్తుల కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వర్లు, తల్లపునేని సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చినగంజాంలో.. చినగంజాం, జనవరి 26: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు 47వ జన్మదిన వేడుకలను శుక్రవారం పండుగలా నిర్వహించారు. స్థానిక టీడీపీ మండల పార్టీ కార్యాలయ ఆవరణలో మండల ప్రధాన కార్యదర్శి అజాద్ అధ్యక్షతన జరిగిన సభలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య కేకు కట్ చేశారు. స్థానిక వాల్మీకి వృద్ధాశ్రయంలోని వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. గ్రామ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో 600 మందికి, సోపిరాల రైల్వేగేటు సెంటర్‌లో 600 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో చినగంజాం గ్రామ పార్టీ అధ్యక్షుడు చెరుకూరి రాఘవయ్య, చినగంజాం, నీలాయపాలెం గ్రామ సర్పంచ్‌లు రాయని ఆత్మారావు, తూమాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ యార్లగడ్డ లక్ష్మి, నాయకులు టి.జయరావు, నక్కల వెంకటనారాయణ, సందు శ్రీనివాసరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్ బాబు, తాటి రాజశేఖర్, కోట శివరామకృష్ణ, పి.పార్థసారిధి, గంటా చెన్నయ్య, శనగపల్లి వెంకటసుబ్రమణ్యం, తుమ్మల పెంట చిన్నా, షేక్ జిలాని, కె.శ్యాంబాబు, జి.నరసింహారావు, డి.తిరుపతిరావు, కె.విష్ణు, జె.సంధ్యారాణి, వాసవీ వనితా క్లబ్ సభ్యులు, పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.